KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం | విజయనగరం | అనకాపల్లి
శ్రీకాకుళం | అల్లూరి జిల్లా (పాడేరు) | పార్వతీపురం

ఆదివారం 30 ఆగస్టు 2026 పేజీలు 16



# చోరీలపై పోలీసుల ఉక్కుపాదం

- జూలైలో 91 కేసుల ఛేదన
- 104 మంది నిందితుల అరెస్టు
- రూ.1.10 కోట్ల సొత్తు స్వాధీనం.. సీపీ హయాంలో రూ.25.24 కోట్ల ఆస్తి రికవరీ

**విశాఖపట్నం సిటీ, ఆగస్టు 29 (మనసులో మాట ) :**

నేరగాళ్ల ఎత్తుగడలకు సాంకేతిక నిఘాతో అడ్డుకట్ట వేసిన విశాఖ నగర పోలీసులు.. చోరీల ఆనవాళ్లను పసిగట్టి వరుస కేసుల గుట్టు విప్పారు. నేరం జరిగిన తీరు నుంచి నిందితుల కదలికల వరకు అన్ని కోణాల్లో దర్యాప్తు సాగించి జూలైలో నమోదైన 106 ఆస్తి నేరాల్లో 91 కేసులను ఛేదించారు. 104 మంది నిందితులను అరెస్టు చేసి రూ.47,42,525 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు వ్యవస్థ ద్వారా రూ.63.45 లక్షల విలువైన 423 తప్పిపోయిన సెల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. దీంతో మొత్తం రూ.1,10,87,525 విలువైన ఆస్తి స్వాధీనం అయింది. పోలీస్ కమిషనర్ కమ్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నేర విభాగం ఉప పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించారు. నేరాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలు 24 గంటలూ శ్రమించి నిందితుల వరకు చేరుకున్నాయి.

**దోపిడీల నుంచి వాహనాల చోరీల వరకు..**

ఛేదించిన 91 కేసుల్లో 2 దోపిడీలు, పగటిపూట జరిగిన 3 గృహ చోరీలు, రాత్రివేళ జరిగిన 7 గృహ చోరీలు, 6 గొలుసు లాక్కెళ్లిన ఘటనలు, 40 ద్విచక్ర వాహనాల చోరీలు, 5 ఆటో రిక్షాల చోరీలు, ఒక తపాలా వాహనం చోరీ, ఒక తీగల చోరీ, 25 సాధారణ చోరీలు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న సొత్తులో 491.62 గ్రాముల బంగారం, 1,645.6 గ్రాముల వెండి, రూ.2,14,525 నగదు, 40 ద్విచక్ర వాహనాలు, 5 ఆటో రిక్షాలు, ఒక తపాలా వాహనం, 8 లారీ బ్యాటరీలు, 61 కిలోల రాగి తీగ, ఒక నిఘా కెమెరాల దృశ్యాలను భద్రపరిచే పరికరం ఉన్నాయి. మొత్తం 441 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా.. వీటిలో 18 చోరీకి గురైన ఫోన్లు, 423 తప్పిపోయిన ఫోన్లు ఉన్నాయి.

**నేరాల కట్టడికి ముమ్మర నిఘా**

నేరాల నివారణలో భాగంగా జూలైలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో 363 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. నేర విభాగం అధికారులు 237 నేర అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు నేరాల రకాలు, నేరగాళ్ల తీరుతెన్నులు, నిఘా కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పగలు, రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో నేరగాళ్ళు, అక్రమ కార్యకలాపాలపై ..మిగతా 15 లో

# అరకులోయలో 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం....

- గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడమే 'సంజీవని' లక్ష్యం: జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్

**పాడేరు ఆగస్టు 29 మనసులో మాట**



అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్‌ను జిల్లాకు తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులోయకు విచ్చేయడం జిల్లా ప్రజలకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్ అన్నారు. అరకులోయ ప్రజావేదిక వద్ద గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సోదర సోదరీమణులు మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రి కి ..మిగతా 11 లో

# వరుణ దేవుని కరుణ కోసం మునగపాకలో పూజలు .......

- కప్పలకు పెళ్లిళ్లు

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**



మునగపాక లో లోకప్పలకు పెళ్లిళ్లు చేశారు అవును మీరు వింటున్నది నిజమే . వరుణ దేవుని కరుణ కోసం వర్షాలు కురవాలని ఈ ఆచారం సనాతన నుండి వస్తుంది. గత కొన్ని మాసాలుగా వర్షాలు లేక వరి నారుమడులకు నీరు పెట్టలేక నారుమడులు ..మిగతా 9లో

# రాఖీ పండుగ రోజే విషాదం..

**ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య....**



- పెందుర్తి చింతల అగ్రహారంలో ఘటన.. దంపతులతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి
- ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు

**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషితో జిల్లాలో రహదారులకు కొత్త వెలుగు**



08

# రూ. 7 కోట్లతో గ్రంథాలయాల అభివృద్ధి

**: గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దొంకాడ రామకృష్ణ**



06

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆర్శనిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## అనకాపల్లి జిల్లాలో కూడా బీసీ విద్యార్థులకు ఎక్సలెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలి



- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**

బీసీ విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్య అందించే ఎక్స్ లెన్స్ సెంటర్ ను అనకాపల్లి జిల్లాలో కూడా ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాండ్రేగుల చందు ప్రభుత్వాన్ని కోరారు. తన కార్యాలయంలో మీడియా తో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో అమలాపురం, తిరుపతి లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేశారు. వీటి నిర్వహణకు రూ. 6.86 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరానికి అనకాపల్లి జిల్లాలో కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని కోరారు. ఇక్కడ అనేకమంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బీసీ విద్యార్థులు ఉన్నారని, వారంతా కార్పొరేటర్ ఫీజులు కట్టలేని పరిస్థితిలో నేపథ్యంలో పదవ తరగతిలోనే చదువుల ఆపేసి పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వారి కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

## ఘనంగా గిడుగు జయంతి వేడుకలు....

**పాలకొండ, ఆగస్టు 29:మనసులో మాట:**



స్థానిక శాఖా గ్రంథాలయం పాలకొండలో తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం నకు పూలదండ వేసి ఆయన సేవలు ఘనంగా కొనియాడారు. పంతులు శ్రీకాకుళం జిల్లా పర్లాఖిమిడి లో 1863 ఆగస్ట్ 29న జన్మించారు. పండితులకే పరిమితమైన గ్రాంథిక భాష స్థానంలో సాధారణ ప్రజలు మాట్లాడే వ్యహారిక భాషగాను చదువురులకు రచనలోకి తీసుకునివచ్చారు.తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన పుట్టినరోజునే రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషాదినోత్సవంగా ప్రకటించారు.సవర భాష సేవలు గిరిజనులులైన సవర భాష ను అధ్యయనం చేసి లిపిని, నిఘంటువు ను తయారు చేశారు.అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 1913లో రావు సాహెబ్ అని,1934 లో కైజర్ ఇ హింద్ అని బిరుదులను ఇచ్చారు. 1938 లో ఆంధ్ర విశ్వకళాపరిషత్ కళా ప్రపూర్ణ బిరుదును ఇచ్చారు. స్థానిక ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు,పాఠకులు సచివాలయం అడ్మిన్ శివ కుమార్ సహాయకురాలు కళ్యాణి పాల్గొన్నారు.

## మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి....



- మునగపాక పీహెచ్సీ ఎదుట ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు
- చూచుకొండ పిహెచ్సి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**

మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని మునగపాక, చూచుకొండ పిహెచ్సి ఎదుట కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రెగ్యులర్ అయ్యేవరకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగి చనిపోతే ఎక్స్ గ్రేషియా 50 లక్షలు వర్తింప చేయాలని, రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్స్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు అందించాలని వివిధ రిమాండ్లతో నిరసన వ్యక్తం చేశారు. గత 50 రోజులుగా మా న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం బాధాకరమని, మేము ప్రభుత్వానికి వ్యతిరేకము కాదని మా ఉద్యోగ భద్రత, మా కుటుంబ భరోసా కోసం ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు ఉద్యోగులు జేఏసీ చైర్మన్ జయలక్ష్మి, కన్వీనర్ రాజబాబు, పలువురు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనులను కచ్చితత్వంతో పూర్తి చేయాలి : జాయింట్ కలెక్టర్ వైశాలి

- భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా రీ-సర్వే ప్రక్రియ జరగాలని అధికారులకు ఆదేశం

**కురుపాం, ఆగస్టు 29 :(మనసులో మాట)**



రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించే దిశగా జిల్లాలో జరుగుతున్న రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పనులను శనివారం జాయింట్ కలెక్టర్ ఆర్.వైశాలి, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలసి కురుపాం మండలం కిచ్చాడ గ్రామంలో క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనుల తీరుతెన్నులను, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను, సర్వే రికార్డులను జాయింట్ కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం సర్వే పురోగతిపై సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. వైశాలి మాట్లాడుతూ భూ రీసర్వే ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి పారదర్శకతతో, కచ్చితత్వంతో పనులు పూర్తి చేయాలన్నారు. సరిహద్దుల వివాదాలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో సర్వే టీమ్‌లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా రీసర్వే పనులను పూర్తి చేసి రైతులందరికీ స్పష్టమైన హక్కు పత్రాలు అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీచేశారు. సర్వే ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని అక్కడికక్కడే నివృత్తి చేయాలని అధికారులను కోరారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్, కురుపాం తహశీల్దార్, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, విఆర్వోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచదార్ల నో మైనింగ్ జోన్‌పై వైసిపి పోరాటం ఫలించింది.....

- వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు స్పష్టీకరణ

**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట**



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు,జిల్లా యువజన విభాగం కార్యదర్శి కాండ్రేగుల జగన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూయలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల పుణ్యక్షేత్రం అయినా పంచదార్ల కొండలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర నాయకులు మాజీ మంత్రివర్యులు రీజనల్ కోఆర్డినేటర్ చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ,నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధరశ్రీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ నాయకత్వం వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమ పోరాటం వల్లే పంచదార్లను నో మైనింగ్ జోన్ ప్రకటన రావడం జరిగింది.ఇదే స్ఫూర్తితో ఇకపై ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటాం...ఈ కార్యక్రమంలో మునగపాక మాజీ సర్పంచ్ దిమ్మల అప్పారావు ,మునగపాక గ్రామశాఖ అధ్యక్షులు మల్ల రామజోగినాయుడు,గ్రామశాఖ కార్యదర్శి భీమిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ లో చిన్నారుల ఆరోగ్య భద్రతపై అవగాహన......

- సిపిఆర్ చేసి చూపిస్తున్న డాక్టర్ యశ్వంత్.

**ఎచ్చెర్ల, ఆగస్టు 29 (మనసులో మాట):**





2024 నవంబర్‌లో సికింద్రాబాద్‌లోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో 6వ తరగతి విద్యార్థి వికాస్ జైన్ భోజన సమయంలో తింటున్న రోటి రోల్ గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరాడక మృతి చెందిన ఘటన మనకు తెలిసినదే. సహ విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వగా, ఆసుపత్రికి తరలించినప్పటికీ బాలుడిని కాపాడలేకపోయారు. ఇటీవల విశాఖపట్నంలో 6 ఏళ్ల యూకేజీ విద్యార్థి తరగతి గదిలో కుప్పకూలి మృతి చెందిన ఘటన తీవ్ర ఆందోళన కలిగించింది. వీటిని దృష్టిలో పెట్టుకొని

చిన్నారుల ఆరోగ్య భద్రత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు రణస్థలం హెడ్ క్వార్టర్ లో ఉన్న శాంతినికేతన్ పాఠశాలలో స్థానిక సూర్య హాస్పిటల్ వారు టీచర్లకు, విద్యార్థులకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ యశ్వంత్ విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణతో పాటు, పాఠశాలలో లేదా ఇంటి వద్ద అనుకోకుండా ఎదురయ్యే అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరించారు. ముఖ్యంగా గొంతులో నాణెం, చిన్న వస్తువు లేదా ఆహార పదార్థం ఇరుక్కొని శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలను డాక్టర్ యశ్వంత్ వివరించారు. ఇటువంటి సందర్భాల్లో భయపడకుండా, పరిస్థితిని అర్థం చేసుకుని, అవసరమైన ప్రథమ చికిత్సను సరైన పద్ధతిలో అందించి, వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు. అలాగే పాఠశాల అసెంబ్లీలో అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోవడం, స్పృహ కోల్పోవడం, వాంతులు రావడం, శ్వాస ఆగిపోవడం లేదా శ్వాసలో ఇబ్బంది కలగడం వంటి పరిస్థితుల్లో పిల్లలు మరియు ఉపాధ్యాయులు ఎలా స్పందించాలో డాక్టర్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించడం ఎంతో కీలకమని తెలిపారు. "సి పి ఆర్" ప్రాముఖ్యతను కూడా డాక్టర్ వివరించారు. ఒక వ్యక్తి స్పందించకపోవడం, సాధారణంగా శ్వాస తీసుకోకపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అత్యవసర వైద్య సహాయం కోరడం, శిక్షణ పొందిన వారు తగిన విధంగా సిపిఆర్ ప్రారంభించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వివరించారు.

అదేవిధంగా వాంతులు వచ్చినప్పుడు లేదా స్పృహలో లేని వ్యక్తిని చూసినప్పుడు తప్పుగా ఏదైనా తినిపించడం, తాగించడం లేదా నోటిలోకి వస్తువులు పెట్టడం వంటి చర్యలు చేయకూడదని, పరిస్థితికి అనుగుణంగా సరైన ప్రథమ చికిత్స మరియు వైద్య సహాయం అందించాలని సూచించారు.

మనసులో మాట

## ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ జన్మదిన వేడుకలు





**సబ్బవరం,29, ఆగష్టు 29 , మనసులో మాట:**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు చోడవరం నియోజకవర్గం పరిశీలకులు గండి రవికుమార్ జన్మదినోత్సవం పురస్కరించుకుని మొగలిపురం గ్రామంలోని ఆయన స్వగృహం నందు జరిగిన జన్మదిన వేడుకలకు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బూడి ముత్యాలనాయుడు పెందుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,నర్సీపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు చిక్కాల రామారావు ,ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కటింగ్ చేయించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు అలాగే పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు సబ్బవరం ఎంపీపీ బోకం రామునాయుడు , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సి ఈ సి మెంబర్ బైలపూడి భగవాన్ జయరాం , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ ఈ సి మెంబెర్లు శరగడం చిన అప్పలనాయుడు , కోడిగుడ్ల దేవీసాంబ ,బొడ్డవు గోవింద్ ,పరవాడ జెడ్పిటిసి పి ఎస్ రాజు , పెందుర్తి జెడ్పిటిసి ఇప్పిలి కనకరాజు గారు, పెందుర్తి మాజీ ఎంపీపీ మదుపాడ అంజి గారు, సబ్బవరం,పరవాడ మండలాల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు , కోన రామారావు , పెందుర్తి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ వార్డ్ అధ్యక్షులు దొడ్డి కిరణ్, పి వి సురేష్ గారు, అప్పికొండ మహాలక్ష్మీ నాయుడు, రాపర్తి మాధవ్, అప్పలనాయుడు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పుల్లేటి వెంకటేష్ గారు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చుక్కా రామునాయుడు, మోపాడ అప్పారావు, కాపుశెట్టి శేషుబాబు, దెద్దం ప్రసాద్, వద్దాది అప్పలరాజు, ఐ డి బాబు, బోను నాయుడు, పెందుర్తి నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు , ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , గండి రవికుమార్ యువసైన్యం పాల్గొన్నారు

## అనకాపల్లి ఆర్టీసీ డిపో లో ట్రైనింగ్ డ్రైవర్స్ కు ఫైర్ సేఫ్టీ పై శిక్షణా కార్యక్రమం

**అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 29 (మనసులో మాట):**




అనకాపల్లి ఆర్టీసీ డిపో లో శనివారం 15 వ బ్యాచ్ ట్రైనింగ్ డ్రైవర్స్ కు ఫైర్ సేఫ్టీ పై ఫైర్ ఆఫీసర్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందుచున్న 15 వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ డ్రైవర్లు కు ఫైర్ సేఫ్టీ పై ఫైర్ ఆఫీసర్ పి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ సత్య ప్రసాద్ తమ సిబ్బంది తో వచ్చి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఫైర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.

నాగేశ్వరరావు బస్ లలో తరచూ జరిగే అగ్ని ప్రమాదాల పైన, అవి నివారించే మార్గాలపైన, లిక్విడ్ సిO2 మరియు పౌడర్ సిO2 ఉపయోగించే విధానం పై డెమో ద్వారా అవగాహన కల్పించారు.ఈ మధ్య తరచూ ఏసీ స్లీపర్ బస్ లలో జరుగుచున్న అగ్నిప్రమాదాల కారణంగా చనిపోతున్న ప్రయాణీకుల ప్రాణాలను,ఆస్తులను ఎలా కాపాడుకోవాలో అన్న విషయాలు పై డెమో ద్వారా వివరణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ బస్ బయలు దేరకముందే ఆయిల్ లీకేజ్ లు ,ఎలక్ట్రికల్ వైర్లు తదితర ఫైర్ కు సంబంధినవి అన్ని చెక్ చేసుకోవాలని కోరారు. డిపో మేనేజర్ ఎ.రాజేశ్వరి మాట్లాడుతూ మందుగుండు, గ్యాస్, పెట్రోల్ వంటి పేలుడు పదార్థాలు బస్ లో అనుమతించ వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో గ్యారేజ్ మెకానికల్ ఇంజనీర్ అశ్విని, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ జి.వి రమణ, డ్రైవింగ్ స్కూల్ అసిస్టెంట్ బాపునాయుడు, ట్రైనీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలవరం ఎడమ కాలువకు వైఎస్సార్ పేరు పెట్టాలి....

- నియోజకవర్గంలోని నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి
- రైతు రుణాలు రీషెడ్యూల్ చేసి.. పశుగ్రాసం అందించాలి : రామకృష్ణ డిమాండ్

**నక్కపల్లి, ఆగష్టు 29 (మనసులో మాట) :**



పోలవరం ఎడమ కాలువకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోగల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బాంధవుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే రైతుల కష్టాలు తీరుతాయని భావించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని రామకృష్ణ తెలిపారు. ఆయన హయాంలోనే భూసేకరణతో పాటు పోలవరం ప్రాజెక్టు, ఎడమ, కుడి కాలువల నిర్మాణ పనులు గణనీయంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. అనంతరం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలోనూ ప్రాజెక్టు పనులు కొనసాగి మరింత పురోగతి సాధించాయని తెలిపారు. తండ్రి, తనయులైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్టు పనుల్లో సుమారు 75 శాతం పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలవరం ఎడమ కాలువకు వైఎస్సార్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, కోటఉరట్లను కరువు మండలాలుగా ప్రకటించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల రుణాలను రీషెడ్యూల్ చేసి వారికి ఆర్థికంగా ఊరట కల్పించాలని పశువులకు తగినంత పశుగ్రాసాన్ని ప్రభుత్వం అందించాలని కోరారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెలగా ఈశ్వరరావు, అయినంపూడి మణిరాజు, గొర్ల గోవిందు, సూరకాసుల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న నోటీసులను సత్వరమే పూర్తి చేయాలి




- అదనపు ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి శేనాపతి డిల్లీ రావు

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,29 , మనసులో మాట:**

పెండింగ్ లో ఉన్న నోటీసులను సత్వరమే పూర్తి చేయాలని అదనపు ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి శేనాపతి డిల్లీ రావు తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ లతో కలసి ఆయన ప్రత్యేక జాబితా సవరణ పై సమీక్షించారు. జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక జాబితా సవరణపై జిల్లా కలెక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గల ఎనిమిది నియోజకవర్గాలలో నోటీసులు పంపిణీ పూర్తయింది లేనిది అడుగగా నోటీసులు పంపిణీ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో మ్యాపింగ్ కాని వివరాలను, ఫార్మ్ 6, 7, 8ల గూర్చి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 93,457 విచారణ జరిగాయని, 7184 పెండింగ్ లో ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి బందరువానిపేట బిఎల్ఓ రమేష్ మాట్లాడుతూ 150 మంది మత్స్యకార ఓటర్లు జాబితాలో నమోదు కాలేదని, మత్స్యకారులు సముద్రంలో వేటనిమిత్తం వివిధ రాష్ట్రాలకు వలస వెళ్లినట్లు చెప్పగా మత్స్యకారులు సముద్రంలో ఉన్నప్పుడు వర్చ్యువల్ గా నమోదు చేయవచ్చని అదనపు సిఈఓ చెప్పారు. వర్చ్యువల్ గా అవ్వకపోతే వారి ఊర్లో ఉన్నటువంటి తల్లిదండ్రులను పెద్దదిగి నమోదు చేయాలని ఆదేశించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 2092 నోటీసులు జారీ చేయగా 1570 విచారణ జరిగాయని, 418 పెండింగ్లో ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హరిఒం పాండ్య, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, తహసీల్దార్ గణపతిరావు, ఎలక్షన్ డిట శ్రీనివాసరావు, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడండి - నేత్ర దానం చెయ్యండి

- ఒకరి నేత్ర దానం వల్ల ఇద్దరి అంధులు జీవితాల్లో వెలుగు నింపవచ్చు..... జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా విజయలక్ష్మి



**పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 మనసులో మాట:**

జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు లో భాగంగా ఈ రోజు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణ లో నర్సిపురం ఉన్నత పాఠశాల లో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు నేత్ర దానం పై అవగాహన సదస్సు నిర్వహించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా, విజయలక్ష్మి నేత్ర దాన ప్రాముఖ్యత వివరిస్తూ ప్రతీ ఒక్కరు నేత్ర దానం చేసి మనదేశంలో అంధత్వ నివారణకు మనందరం కృషి చేసి అంధులకు చూపునిచ్చే బాధ్యతను తీసుకోవాలని కోరారు.జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కంటి చూపు సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, నేత్ర దానం పై అపోహలు వివరించారు.జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ మనిషి మరణానంతరం శరీరం లో దానం చేసే అవయవం నేత్రాలు మాత్రమే కావున ప్రతీ ఒక్కరు నేత్రాలను మరణానంతరం దానం చేసి పుణ్యం పొందవచ్చు అని అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి అనురాధ, కొంతమంది ఉపాధ్యాయులు తమ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చి అంగీకార పత్రాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ కు అందచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా శ్రీరాములు, ఎం ఎల్ హెచ్ పి రాజేశ్వరి మరియు ఆషా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్జిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## కష్టపడే కార్యకర్తలకు జనసేనలో సముచిత గౌరవం

- రాంబిల్లి మండల ఉపాధ్యక్షుడు ఎరిపిల్లి సత్తిబాబుకు సన్మానం



**రాంబిల్లి ఆగస్టు 29 మనసులో మాట**

మంగళగిరి, ఆగస్టు 28: జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మంగళగిరిలో నిర్వహించిన జనసేన ఆత్మీయ సమావేశంలో రాంబిల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు ఎరిపిల్లి సత్తిబాబుకు, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ తళాసి వెంకటేష్‌ని ఘన సన్మానం లభించింది. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేస్తూ చేసిన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఆయనను సత్కరించింది.

పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా సత్తిబాబుకు శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు జనసేనలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి కార్యకర్తల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పలువురు నాయకులు అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, సేవాభావంతో ముందుకు సాగేవారికి సముచిత గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

తన సేవలను గుర్తించి సన్మానించిన పార్టీ అధినాయకత్వానికి ఎరిపిల్లి సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి, అధినేత పవన్ కల్యాణ్ ఆశయాల సాధనకు మరింత కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు.

## టిడిపి హయంలోనే రోడ్ల అభివృద్ధి.....



**చీడికాడ, ఆగస్టు 29, (మనసులో మాట)**

టిడిపి హయంలోనే రోడ్ల అభివృద్ధి చెందు తున్నాయని మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు మండలంలో వరహాపురం నుండి విజయరామరాజుపేట వరకు మూడు కోట్ల తో నిర్మించు నున్న ఆర్ అండ్ బి రోడ్డుకి వరహాపురంలో అలాగే కోణం నుండి విజయరామరాజుపేట వరకు రెండు కోట్ల 85 లక్షలుతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డుకి అప్పలరాజుపురంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చోడవరం ఎమ్మెల్యే కెఎస్. ఎన్.రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఒక ఆర్ అండ్ బి రోడ్డు కూడా నిర్మించలేదని ఆరోపించారు ఈ కార్యక్రమంలో కోణం ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కొట్యాడ చిన్నంనాయుడు చీడికాడ పిఎసి ఎస్ అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం టిడిపి నాయకులు పోతుబంటి రాజుబాబు గవిరెడ్డి శ్రీనివాసరావు దొడ్డి వెంకటరమణ కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం లోనే సాధ్యం : అప్పారావు (మాస్టర్)



**శృంగవరపుకోట, ఆగస్టు 29: (మనుసులో మాట )**

ఇంటింటికి తెలుగుదేశం ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస గ్రామం 202,203,బూత్ లలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి రెండేళ్ల పరిపాలన, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం గూర్చి ప్రజలకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపఅధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు (మాస్టర్), మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ , స్టేట్ అయ్యరక కన్వీనర్ బంగారు రమేష్ ,మండల బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ్ పార్టీ అధ్యక్షులు కొరుపోలు అప్పారావు, వల్లేపు కైలాష్, కర్రీ సూర్య నూకరాజు,యూనిట్ ఇంచార్జ్ 5 వార్డ్ మెంబర్ అప్పికొండ శ్రీనువాసరావు , మధు, టీడీపీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరల మంటతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు.....!

- ఎన్నికల హామీలు గాలికి.. ధరల పెరుగుదలతో ప్రజలపై ఆర్థిక భారం
- పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే అదుపు చేయాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ రహిమాన్



**విశాఖపట్నం సిటీ, ఆగస్టు 29 (మనసులో మాట ) :**

నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యుడి ఇంటి బడ్జెట్ తలకిందులవుతోందని సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి షేక్ రహిమాన్ ధ్వజమెత్తారు. ఎన్నికల వేళ హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు.. ఇప్పుడు ధరల భారాన్ని ప్రజల నెత్తిన మోపుతున్నాయని మండిపడ్డారు. పెంచిన నిత్యావసర ధరలను తక్షణమే అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఆరిలోవ అంబేద్కర్ జంక్షన్ వద్ద శుక్రవారం ఉదయం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రహిమాన్ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నిత్యావసర ధరలు తగ్గిస్తామని, నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని,ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రైతే రాజు, రైతే వెన్నెముక అని చెబుతూనే పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా దళారులను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. నాలుగు నెలల్లో బియ్యం ధర రూ.400 మేర పెరిగిందని, పంచదార, పప్పులు, నూనె ధరలు కూడా విపరీతంగా పెరిగాయని తెలిపారు. ధరల పెరుగుదలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సామాన్య ప్రజలపై మరింత భారం పడుతోందన్నారు.

**హామీలు ఎక్కడ?**

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అనుసరిస్తోందని రహిమాన్ విమర్శించారు. పెద్ద కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా ప్రభుత్వ వనరులను కట్టబెడుతున్నారని ఆరోపించారు. గూగుల్ డేటా కేంద్రాలకు వందలాది ఎకరాల భూమిని 99 సంవత్సరాలకు 99 పైసలకు కట్టబెట్టి, విద్యుత్తు, నీరు ఉచితంగా అందిస్తూ, 25 సంవత్సరాలపాటు పన్నులు ఉచితంగా ఇస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల స్థలం, ఇల్లు నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు రూ.1,500, నిరుద్యోగులకు రూ.3,000 భృతి, కొత్త రేషన్ కార్డులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లకు పైగా అవుతున్నా హామీలను అమలు చేయకుండా నిత్యావసర ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచేలా ఆర్థిక భారం మోపుతున్నారని రహిమాన్ మండిపడ్డారు. ధరల పెరుగుదలను అరికట్టి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

**'మార్పు కావాలి.. మార్పు రావాలి'**

దళితులు, ఆదివాసీలు, మైనార్టీలపై దాడులను ఆపాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ డిమాండ్ చేసింది. 'బదలావ్ జరూరీ హై.. మార్పు కావాలి.. మార్పు రావాలి.. మోదీ హటావో.. దేశ్ బచావో' అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. సెప్టెంబరు 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్షలాది మంది ప్రజలు, కార్మికులతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆరిలోవ ఏరియా కార్యదర్శి కొమర సందీప్, మంత్రి కుమార్, ఏ.దేవుడమ్మ, సీహెచ్.కాసుబాబు, బి.పుష్పలత, ఏ.రవి, బి.చిరంజీవి, షేక్ మస్తాన్, బి.రామకృష్ణ, టి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## గంట్యాడ హైస్కూల్లో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం......

**గంట్యాడ, ఆగస్టు 29 ( మనసులో మాట):**

గంట్యాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఫెన్సింగ్ ఎన్ఐఎస్ కోచ్, ఫెన్సింగ్ జాతీయ క్రీడాకారుడు పోతంపల్లి అనిల్ కుమార్ ను, ఎన్ ఐ ఎస్ సైక్లింగ్ కోచ్, జాతీయ సైక్లింగ్ క్రీడాకారుడు ధరమ్ సింగ్ గణేష్ కుమార్ లను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలమండ ఝాన్సీ ,



పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పీవీ ఎస్ ఎన్ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఆటలు చాలా ముఖ్యమైనవని అన్నారు. ఆటలు జీవితంలో ఆఖరి దశ వరకు కూడా మనకి ఎంతో ఉపయోగపడతాన్నారు.శారీరక, మానసిక ఎదుగుదలకి, ప్రశాంత జీవనం గడపడానికి, అలాగే సమాజంలో మనం ఎదుర్కొంటున్నటువంటి సమస్యల నుంచి బయటపడటానికి కావలసిన ఆత్మస్థైర్యాన్ని మానసిక నిబ్బరాన్ని ఈ ఆటలాడటం వలన మనకి కలుగుతున్నాయని విద్యార్థిని, విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి రామ్ దేవ్ జిమ్ లో ఘనంగా మేజర్ ధ్యాన్చంద్ జయంతి వేడుకలు

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 29 మనసులో మాట:**

అనకాపల్లి శ్రీ రామ్ దేవ్ జిమ్ ప్రాంగణంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మేజర్ ధ్యాన్చంద్ చిత్రపటానికి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణాజీ, శిలపరశెట్టి బాబి పూలమాలవేసారు. ఈ సందర్భంగా కృష్ణాజీ మాట్లాడుతూ ధ్యాన్చంద్ 1905లో జన్మించారన్నారు. అందువల్లే 121 వ జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్య



దర్శి శిలపరశెట్టి బాబి మాట్లాడుతూ హాకీ క్రీడలో 1928, 1932,1936 లో వరుసగా మూడు సార్లు ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. 1956 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డ్ ప్రకటించిందని, హాకీ మాంత్రికుడు గా పేరు గాంచారని తెలిపారు. కరిమత్తుల శ్రీను మాట్లాడుతూ ధ్యాన్చంద్ ని క్రీడాకారులందరూ ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు అమరపల్లి కృష్ణాజీ, శిలపరశెట్టి బాబి (నేషనల్ బాడీ బిల్డర్), ఎన్. పీ. చంద్రశేఖర్, కేసు బోయిన నరేంద్ర, మద్దాల రాకేష్, ఉగ్గిన శ్రీను, శిలపరశెట్టి ప్రసాద్ బాబు, దండా వెంకటరమణ, పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ రాందేవ్ విద్యార్థులకు బస్కి పోటీలు నిర్వహించి జిమ్ ప్రతినిధులు అమరపల్లి కృష్ణాజీ, కరిమత్తుల శ్రీను, గుమ్మాల నరసింగరావు, గుమ్మాల నాగేశ్వరరావు విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మనసులో మాట

# గన్నెలలో చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు అధికారులు







- **అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలం గన్నెల పంచాయతీ ఆర్కే నగర్‌లో సంజీవని కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.**
- **ఆరోగ్య రథాలను జెండా ఊపి ప్రారంభించారు.**
- **ఆర్.కె.నగర్‌లో సంజీవని లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి అయ్యారు.**
- **గన్నెల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. డ్రోన్ ద్వారా రక్త నమూనాల రవాణా విధానాన్ని పరిశీలించారు.**
- **కొండ ఎంత దూరంలో ఉన్నా... వైద్యం మీ దగ్గరకే రావాలి**
- **గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు: సీఎం చంద్రబాబు**

**పాడేరు ఆగస్టు 29: మనసులో మాట**

గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మారుమూల కొండ ప్రాంతాల్లో వైద్యం కోసం ప్రజలు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా సంజీవని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శనివారం అరకు మండలం గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టామని చెప్పారు. గిరిజన బిడ్డలు థింసా నృత్యంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించడం గర్వకారణమన్నారు.

**వైద్యం మీ ఇంటి వద్దకే**

కొండ ఎంత దూరంలో ఉన్నా.. వైద్యం ప్రజల దగ్గరకే రావాలని సీఎం అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆస్పత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలు అందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా మారుమూల ప్రాంతాల్లో సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. అత్యవసర వైద్య సేవల కోసం జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య మౌలిక సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకువస్తున్నామని ప్రకటించారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

# ఘనంగా మాతృభాష మరియు జాతీయ క్రీడా దినోత్సవం




**సబ్బవరం, ఆగస్టు 29, మనసులో మాట :**

సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాతృభాషా దినోత్సవాన్ని మరియు జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టివిఎవి నివేదిత మాట్లాడుతూ, మాతృభాష అమ్మ లాంటిదని, భాష సంస్కృతిని మరియు సాంప్రదాయాన్ని తెలియజేస్తుందని, మాతృభాష పరిజ్ఞానంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని, తద్వారా ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే సంభాషణ చేయడం ద్వారా, భాషను బతికించుకోవడంతో పాటు తెలుగు సంప్రదాయాన్ని పరిరక్షించగలం అని అన్నారు. అలాగే మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజుని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉత్తేజితాన్ని, ఆరోగ్య భారతాన్ని నిర్మించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని, కాబట్టి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని, నచ్చిన క్రీడాంశంలో రాణించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమం తెలుగు శాఖా డాక్టర్. తిరుమల రావు నిర్వహణలో జరగగా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం గోవిందరావు, డాక్టర్ వివి గోపాలకృష్ణ, డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ పి.రాజ్యలక్ష్మి .కె ప్రభుదాస్, పి మురళి మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ లెక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీరందని భూములకు నష్ట పరిహారం ఇవ్వాలి

- **18 గ్రామాల పరిధిలో ఎకరాకు 20వేలు నష్ట పరిహారం ఇవ్వాలి**
- **నీరు ఇవ్వలేనప్పుడు విత్తనాలు, ఎరువులు ఎందుకు పంపిణీ చేశారు.**



**పాలకొండ, ఆగస్టు 29,మనసులో మాట :**

తోటపల్లి ఎడమ కాలువ చివర ఎకరాకు సాగునీరందిస్తామన్న రాజకీయ నాయకుల మాటలు నీటి మూటలే అయ్యాయి. అందుకే నీరందని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. ఎగువ గ్రామాలకు సాగునీరందించి చివర 18 గ్రామాలకు సాగునీరివ్వలేమని చెప్పిన జలవనరుల శాఖపై ఏమి చర్యలు తీసుకున్నారు. వరుణుడి కరుణతో తిండికయినా గింజలు దొరుకుతాయన్న ఆశాజీవి రైతు అధిక పెట్టుబడితో వర్షాధారంతో రైతులు సేద్యం చేస్తున్నారు. అన్ని చెరువుల్లో వర్షానికి కొంత నీరు చేరినా నరసింహ చెరువు మాత్రం నల్లమల అడువులను తలపిస్తుందని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న వ్యవసాయ శాఖ అని అభ్యుదయ రైతు, వాటర్ రీసోర్స్ రైతు శాస్త్రవేత్త ఖండాపు ప్రసాదరావుఅన్నారు. జూలై రెండో వారంలో ఖరీఫ్‌కు తోటపల్లి ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడిచిపెట్టినప్పుడు పూర్తి స్థాయిలో సాగునీరందిస్తామని చివర ఎకరాకు సాగునీరందిస్తామని సాగునీరు విడిచిపెట్టిన ప్పుడు మంత్రి, ప్రాజెక్టు చైర్మన్ నీటి సంఘాల అధ్యక్షులు, ఇరిగేషన్ శాఖలు మేకపోతు గాంభీరంతో చెప్పారు. దిగువ రైతులు, సాగునీరంద లేదని డిస్ట్రిబ్యూటరీకే షట్టర్లు వేయాలని, లస్కర్లను నియమించాలని రైతులు పలుమార్లు మన్యం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా షట్టర్లకు శిథిలావ్యస్థలో ఉన్న చెరువు మదుములకు నిధులు లేవని చేతులెత్తేశారు. పాలకొండ ప్రాంతానికి సాగునీరందించాలని వినతులు సమర్పించినా కలెక్టర్‌తో పాటు పాలకొండకు సంబంధించి 18 గ్రామాలకు నీరందించ లేమని జలవనరుల శాఖ తెలిపింది. దిగువ రైతుల పరిస్థితి ఏమిటని అడగలేకపోయారు. మంత్రి సంధ్యారాణి అక్కడున్న సబ్ కలెక్టర్‌తో రైతులతోను, ఇరిగేషన్ శాఖతో చర్చలు జరపాలని తెలిపినా అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు రెండు దపాలు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. జలధార జలహారతి పథకం కింద నరసింహ చెరువుకు నిధులిచ్చినా నరసింహ చెరువులో పని జరగలేదు. పని జరగకుండా విజయపథంలో నరసింహ చెరువు అని ప్రకటనలు ఇచ్చారు. దీనిపై దర్యాప్తు జరపాలని సబ్ కలెక్టర్‌కు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చినా ఈ నెల 12న వస్తామని చెప్పి దుమ్మా కొట్టారు. ఈ వర్షానికి చుట్టుపక్కల చెరువుల్లో నీరు చేరినా నరసింహ చెరువు మాత్రం నల్లమల అడవిని తలపిస్తుంది.

# అనకాపల్లి లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు....

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 29 (మనసులో మాట):**



అనకాపల్లి పట్టణం లో శనివారం సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి సంస్థ అధ్యక్షులు బిల్లా నాగభూషణం పూలమాలలు వేసి నీరాజనాలు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల వారు తను వ్రాసిన ఆముక్తమాల్యద కావ్యం ను తెలుగు భాషలో వ్రాసి దేశభాషలందు తెలుగు లెస్స అని వ్రాసి తెలుగు భాష పై తనకు గల మక్కువను, భక్తిని చాటి చెప్పారన్నారు. ఎందరో మహా కవులు తెలుగు భాషలో ఎన్నో గ్రంథాలు, కావ్యాలు, పురాణాలు, వ్యాసాలు, కథలు, కవితలను వ్రాసి తెలుగు భాషా వ్యాప్తికి ఎంతగానో కృషి చేసారని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషను రాష్ట్ర భాషగా గుర్తించి తెలుగు భాషను అధికారిక తెలుగు భాషగా చేసి తెలుగు భాషా వ్యాప్తికి కృషి చేయాలన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషలోనే వ్రాత ప్రతులు జరిగేలా ఆదేశాలను జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్వీట్ లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో సిద్దార్ధ అసోసియేషన్ సహాయకార్య దర్శి రొబ్బి మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు బొద్దు సోమరాజు, అయ్యగారు వెంకటరమణ మూర్తి, ఈడా నాగేశ్వర రావు,బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు సూచన

**చీడికాడ, ఆగస్టు 29, (మనసులో మాట)**



శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అప్పలరాజుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. సతీష్ అన్నారు. కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా యువ భారత్ ఆధ్వర్యంలో శనివారం అప్పలరాజుపురంలో నేషనల్ స్పోర్ట్స్ డే లో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడలు విద్యార్థులకు మానసిక, శారీరక వికాసానికి ఎంతో అవసరమని విద్యార్థులు కేవలం విద్యలో మాత్రమే కాకుండా క్రీడలలో కూడా రాణించాలి అని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సతీష్ సూచించారు. ఈ క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మై భారత్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 బత్తి వెంకట రమణ ఉపాధ్యాయ సిబ్బంది. మై భారత్ జాతీయ యువ వాలంటీర్ జీ. జ్ఞానదీపు పాల్గొన్నారు

## నేపాల్ వరదల్లో మృతి చెందిన వారికి వుడ్ పేట ప్లే కిడ్స్ పాఠశాల విద్యార్థులు నివాళులు

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**



నేపాల్‌లో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదలు ఆ దేశంలోని స్థానికులను పర్యాటకులను మానస సరోవర కైలాస యాత్ర యాత్రికులను మృత్యు ఒడిలోకి చేర్చిన హృదయ విదారక నేపథ్యంలో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకి దేవుడు రక్షణ కల్పించాలని కరస్పాండెంట్ శెశెట్టి గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టిపొట్టి చిన్నారులు కన్నీటి పర్యంత నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత సిబ్బంది విశ్రాంత ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వియ్యంపేట లో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ క్యాంప్ కండక్ట్

**శృంగవరపుకోట, ఆగస్టు 29: (మనుసులో మాట )**



రిషి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆర్గనైజేషన్ వారు కొత్తవలస మండలం వియ్యంపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా దత్తత తీసుకొని, శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యం తో ఐ క్యాంప్ కండక్ట్ చేసి 80 మంది ఓపీ చూడగా 15 మంది కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక కాగా 30 మందికి కళ్ళద్దాలు కి ఎంపిక అయినట్లు ఏ. జి. ఏమ్. కె. బంగార్రాజు తెలిపారు. గీతం డెంటల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డా " కె.మనీష్ కుమార్ ఆధ్వర్యంలో 62 మందికి ఓపి చూడగా 22 మందికి డెంటల్ ఫిల్లింగ్ కి, 30 మంది డెంటల్ ఎక్స్ట్రాక్షన్ కి, 10 మంది స్కేలింగ్ కి ఎంపిక అయినట్లు తెలిపారు. అలాగే వియ్యంపేట పంచాయతీ కి మూడు సి. సి.కెమెరాలు అందించినట్లు పులిబంటి రాము తెలిపారు.అనంతరం ఉచితంగా మందులు అందించినట్లు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. వింధ్య, హర్షిత్ సింగ్, టి. రీతికా, బ్రింద ప్రకాష్, ఎస్. రియా, కృషయపటేల్, కరణ్ ఏ. ఆర్. ఎస్, మాజీ సర్పంచ్ పులిబంటి రాము, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎన్.ఏం. లక్ష్మి, ఆశ వర్కర్ వరలక్ష్మీ లు పాల్గొన్నారు .

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం

**పాలకొండ, ఆగస్టు 29, మనసులో మాట:**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలుగు విభాగం వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.అప్పారావు అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా జరుపుకుంటామని గ్రాంథిక భాషను వ్యవహారిక భాషలోకి తీసుకొచ్చి భాషను ప్రజలకు అందుబాటులు చేయడంలో గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు ఎనలేని కృషి చేశారని తెలిపారు. అలానే హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటారని, అలానే మేజర్ ధ్యాన్ చంద్ నేతృత్వంలో భారతదేశం మూడు సార్లు ఒలింపిక్స్ నందు 1928 ,1932 ,1936 నందు గోల్డ్ మెడల్ సాధించిందని ధ్యాన్చంద్ చేసిన కృషి నేటికీ ఆదర్శప్రాయమైందని అందుచేత విద్యార్థిని విద్యార్థులు సాహిత్య అంశాలతో పాటు క్రీడాంశాల్లోనూ ప్రతిభ చూపి కళాశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు , ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ బి.రాజు , అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ప్రభాకర్ రావు , తెలుగు విభాగాధిపతి బి.గురయ్య ,.వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ ఎస్ సీతారాం ఇతర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రూ. 7 కోట్లతో గ్రంథాలయాల అభివృద్ధి : గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ

- పాఠకులు, విద్యార్థుల సౌకర్యార్థం 40 గ్రంథాలయాల పనివేళల్లో మార్పు
- గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**విజయనగరం, ఆగస్టు 29 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థకు సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు, అజెండా అంశాలను సభ ముందుంచి సభ్యుల ఆమోదం పొందారు. పౌర గ్రంథాలయ శాఖ, మంగళగిరి సంచాలకులు ఆర్.సి.నెం. 01ఏ2/2026, తేదీ 11062026 ద్వారా ముందస్తుగా ఆమోదించిన ప్రతిపాదనలను కూడా సమావేశంలో ప్రవేశపెట్టి పూర్తిస్థాయి ఆమోదం తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు తదితర అవసరాల కోసం ప్రభుత్వ గ్రాంట్‌గా రూ.7,00,00,000 (రూ.7 కోట్లు) అంచనా బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది. పాఠకులు, విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్ర గ్రంథాలయం మినహా జిల్లా పరిధిలోని 40 గ్రంథాలయాల పనివేళలను మార్చే ప్రతిపాదనకు సమావేశం ఆమోదం తెలిపింది. ఇందులో 37 శాఖా గ్రంథాలయాలు, 3 గ్రామీణ గ్రంథాలయాలు ఉన్నాయి. ప్రతిపాదిత కొత్త పనివేళలు ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఉండేలా నిర్ణయించారు. ఈ ప్రతిపాదనను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్, సంచాలకుల ఆమోదం కోసం పంపాలని సమావేశం నిర్ణయించింది. ఆర్ఆర్ఎల్ఎఫ్ గ్రాంట్ల కింద మ్యాచింగ్, నాన్‌మ్యాచింగ్ పథకాలకు రూ.5,00,580 కేటాయింపులు చేశారు. అదేవిధంగా సెస్ ఫండ్ ద్వారా పరిపాలన, నిర్వహణ, పుస్తకాల కొనుగోలు, గ్రంథాలయ భవనాల నిర్మాణం తదితర అవసరాలకు బడ్జెట్ పార్ట్IIలో నిధులు కేటాయించారు. గ్రంథాలయాల ఆధునీకరణ, మౌలిక వసతుల అభివృద్ధికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. ఇందులో భాగంగా డిజిటలైజేషన్‌కు రూ.50,000, నూతన పుస్తకాల కొనుగోలుకు రూ.33 లక్షలు, భవన నిర్మాణాలకు రూ.50లక్షలు కేటాయించారు. ఆధునిక సదుపాయాలతో గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసి, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి, పాఠకులకు విస్తృతమైన విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి దాతలు ముందుకు రావాలని చైర్మన్ డొంకాడ రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లాలోని దాతలు పెద్ద ఎత్తున పుస్తకాలను, ఫర్నిచర్ ను గ్రంథాలయాలకు దానం చేసి, విద్యార్థులు, పాఠకుల్లో జ్ఞాన వికాసానికి తమ వంతు సహకారం అందించాలని, గ్రంథాలయం భావనలు మరమ్మత్తులకు దాతలు సహకరించాలని ఆయన కోరారు.

## సబ్బవరంలో సహస్ర న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం....

**సబ్బవరం, ఆగస్టు 29, మనసులో మాట:**







మండల కేంద్రమైన సబ్బవరం లో శుక్రవారం సహస్ర న్యూట్రిషన్ సెంటర్ ను అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గొంప దేముడు నూతనంగా ప్రారంభించారు. సబ్బవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై భాగం లోగల ఫస్ట్ ఫ్లోర్ లో న్యూట్రియషన్ సూరెడ్డి రామలక్ష్మి , ఆదిరెడ్డి. పైడిమనాయుడు లు ఏర్పాటు చేసిన ఈ సహస్ర న్యూట్రిషన్ సెంటర్ ను తన చేతుల మీదుగా ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందని, ఆరోగ్యమే మహా భాగ్యం అనే నానుడిని అనుసరించి అందరూ న్యూట్రియషన్ సలహాలు పాటించి, తగిన పోషకాహారం, తీసుకోవటంతో పాటు, వెయిట్ లాస్ పొందేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపు నిచారు. ఈ సందర్భంగా సహస్ర న్యూట్రిషన్ సెంటర్ యజమాని ఎస్.రామలక్ష్మి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో న్యూట్రిషన్ ఫుడ్ పై అవగాహన కల్పించాలని, జంక్ ఫుడ్ తీసుకోవటం వలన కలిగే అనర్థాలను వివరించటంతో పాటు, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా శరీర బరువు తగ్గించడానికి మెళకువలు ఈ సెంటర్ ద్వారా నేర్పిస్తామని తెలిపారు. ఎక్కడో పట్టణ ప్రాంతాలకే పరిమితమైన న్యూట్రిషన్ సెంటర్ సదుపాయం గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పటం విశేషమని ఆదిరెడ్డి పైడం నాయుడు అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల కు నిత్యం అందుబాటులో ఉండే విధంగా ఈ" సహస్ర న్యూట్రిషన్ సెంటర్" ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్య క్రమంలో, పి. గణ లక్ష్మి, ఎ. వరలక్ష్మి, పలువురు న్యూట్రిషన్ సలహాలకు, డెమో కోసం వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగర పంచాయతీ ఓటర్ల జాబితాను శాస్త్రీయ పద్ధతిలో రూపకల్పన చేయాలి: సీపీఎం డిమాండ్

**పాలకొండ, ఆగస్టు 29 ,మనసులో మాట :**




నగర పంచాయతీ పరిధిలోని ఓటర్ల జాబితాను పూర్తి శాస్త్రీయ పద్ధతిలో రూపొందించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం పాలకొండలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దావాల రమణారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని 28 వార్డుల పునర్విభజనకు సంబంధించి ఆగస్టు 20వ తేదీన తుది నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలిపారు. సెప్టెంబర్ 3వ తేదీన 28 వార్డుల ఓటర్ల జాబితాలను ప్రకటించనున్నట్లు మీడియా ద్వారా సమాచారం ఉందన్నారు. అయితే, ప్రస్తుతం సచివాలయాల వేదికగా జరుగుతున్న ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతికి విరుద్ధంగా సాగుతోందని ఆరోపణలు వస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. వార్డుల సరిహద్దుల (బౌండరీల) ఆధారంగా, ఆయా ప్రాంతాల పరిధిలోని ఓటర్లందరినీ సంబంధిత వార్డులోనే చేర్చేలా జాబితాలు సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, నగర పంచాయతీలోని 9 సచివాలయాల పరిధిలోకి ఏయే వార్డులు వస్తాయి? ఆయా వార్డుల పరిధిలోని వీధుల వివరాలు ఏమిటి? అనే విషయాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. ఆ వివరాలకు అనుగుణంగానే పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని పాలనా యంత్రాంగాన్ని సీపీఎం కోరింది. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు ఏ. లక్ష్మణరావు, ఎం. రమేష్, ఎస్. నారాయణ రావు, గిరి హేమ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

# క్రీడారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం: ఆగస్టు 29 (మనసులో మాట )**





హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని క్రీడాకారులకు, యువతకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా తన గతాన్ని గుర్తుచేసుకుంటూ, తాను గతంలో వాలీబాల్ క్రీడాకారుడినని, ఎమ్మెల్యే గణబాబు, కృష్ణమోహన్‌లతో కలిసి ఆడేవాడినని తెలిపారు. స్టేట్ స్థాయికి ఎంపికైన సమయంలోనే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పిలిచి 25 ఏళ్ల వయసులోనే తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, దాంతో క్రీడలకు దూరమై రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతో కీలకమని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తాను కూడా క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించానని వివరించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం ఉండాలని, గతంలో ఉన్నట్లుగానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వేలలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు కేటాయించారని, ఇటీవల డి ఎస్ సి ఉద్యోగాల నియామకాల్లో దాదాపు 380 మందికి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ఈ రిజర్వేషన్ నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలోని పాత ఉన్నత పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి రన్నింగ్ ట్రాక్‌లు, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులను అభివృద్ధి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లోని చెరువుల గట్లను వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌లుగా తీర్చిదిద్దాలని అధికారులకు, ప్రభుత్వానికి సూచించారు. బడ్జెట్‌లో విద్య, వైద్యం, క్రీడారంగానికి నిధులు తగ్గించకుండా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే తమ స్వగ్రామమైన నర్సీపట్నంలో స్కేటింగ్ రింక్ ఏర్పాటు చేయడంతో స్థానిక క్రీడాకారిణి పెద్ది రెడ్ల చైత్ర దీపిక జపాన్ వరకు వెళ్లి పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రతి ఊరిలోనూ ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. క్రీడారంగం అభివృద్ధికి మీడియా కూడా తగిన ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని కోరారు.

# ఒకరి నేత్రదానం ఇరువురికి చూపు....

- జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు పిలుపు
- ఘనంగా నేత్రదాన పక్షోత్సవాలు



**ఎచ్చెర్ల, ఆగస్టు 29, (మనసులో మాట):**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ అద్వర్యంలో కళ్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం ద్వారా 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది . ఈ ఉత్సవాలు25/8/2026 నుండి 08 /09/2026 నిర్వహించబడతాయని తెలియజేశారు. ఈరోజు రణస్థలం మండలం జేఆర్ పురం, రణస్థలం గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంధత్వ నివారణ కార్యక్రమాల్లో భాగంగా అవగాహన, కార్నియా సేకరణ , కంటి చూపు మందగించే వారికి చికిత్సలు తదితర కార్యక్రమాలు చేపట్టి అంధత్వాన్ని నివారించడానికి నిరంతరము అనేక కార్యక్రమాలు చేస్తున్నామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు అన్నారు. మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలతో పాటు కార్నియా సేకరణ చేపడుచున్నామని ఇప్పటివరకు 1194కార్నియాలను సేకరించి చూపును ప్రసాదించడం జరిగినది . శాంతినికేతన్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్, రెడ్ క్రాస్ వాలంటీర్స్ స్లొగన్స్ చేస్తూ ప్లేకార్డ్స్ ప్రదర్శిస్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.రెడ్ క్రాస్ ప్రతినిధులు కే.సత్యనారాయణ, పి .చైతన్య కుమార్, పి. చిన్ని కృష్ణ, బి. మను కుమార్,పి. సుజాత, కళాశాల డైరెక్టర్ గుంటుకు చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ రెడ్డి ఆదినారాయణ బోధన సిబ్బంది, విద్యార్థులు, వాలంటీర్స్ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొండలేవిడి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్ ఐ రమేష్ నాయుడు

**కురుపాం ఆగస్టు 29 (మనసులో మాట.)**





ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా, ఎల్విన్‌పేట సి.ఐ హరి ఆధ్వర్యంలో కొండలేవిడి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఎస్.ఐ రమేష్ నాయుడు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని పరిసరాలను నిశితంగా పరిశీలించడం జరిగింది, చట్టవ్యతిరేకమైన వస్తువులు, సరుకులు కొరకు తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి, వారితో మాధక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని గ్రామంలో సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట ఎస్.ఐ. మరియు రెండు స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారని ఎస్.ఐ రమేష్ నాయుడు తెలిపారు..

**డ్రగ్స్ కు నో కార్యక్రమం.**

పి.లేవిడి జంక్షన్ లొ డ్రగ్స్ కి నో చెప్పండి అనే నినాదంతో మాదకద్రవ్యాలు కు దూరంగా ఉండండి జీవితాల్ని కాపాడుకోండి అని నీలకంఠాపురం ఎస్.ఐ రమేష్ నాయుడు అవగహన కల్పించారు. మాదకద్రవ్యాల వలన కలుగు ప్రమాదాలు, వాటి వినియోగం వలన జీవితంలో కలిగే నష్టాలు ప్రజలకు వివరించారు, మాధకద్రవ్యాల వినియోగం, రవాణా, అమ్మకం, ఉత్పత్తి మొదలగునవి నేరమని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ .ఐ రాంబాబు కానిస్టేబుల్స్ కిరణ్, దొర, హోంగార్డు బాలకృష్ణ లు పాల్గొన్నారు..

# రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

- మునగపాక గ్రామ టిడిపి అధ్యక్షుడు దాడి శివ



**మునగపాక, అక్టోబర్ 29, మనసులో మాట**

మునగపాక గ్రామంలో ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ఎన్టీఆర్ కాలనీలో జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు కొనసాగుతున్న మునగపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుర్పెట్టి అప్పలనాయుడు బూత్ కన్వీనర్ బీ సెట్ గోవిందా ఎన్టీఆర్ కాలనీ నాయకులు వీరి దేవత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు అందించడం లో కూటమి ప్రభుత్వం విఫలం: సిపిఐ

**పార్వతీపురం జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 మనసులో మాట :**



పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ కుమార్,ఈవి నాయుడు గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సీతారాం దొర ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు వేలాది రూపాయలను పన్నుల రూపంలో మున్సిపాలిటీకి చెల్లిస్తున్నప్పటికీ అందుకు తగిన విధంగా మౌలిక సదుపాయాలను అందుకోలేని దౌర్భాగ్య స్థితిలో పట్టణ ప్రజలు ఉన్నారన్నారు.ఎన్నికల ముందు పోటీ చేసే పార్టీల అభ్యర్థులు మాత్రం ఈ మున్సిపాలిటీ పైన ప్రజల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఎన్నికలలో గెలిచిన అనంతరం మొదటిసారిగా పట్టణంలో ఉన్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మభ్యపెట్టి గారడీ మాటలు చెప్పి ప్రజల దగ్గర నుంచి ఓట్లు గుంజుకొని గద్దెనెక్కిన అనంతరం ఈ పట్టణ ప్రజల బాగోగులను గాలికి వదిలేసే పరిస్థితి నెలకొందని ఇటీవల గెలిచిన కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు కూడా ఇవే కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారని ప్రజలకు త్రాగునీరు అందించేందుకు కనీస చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.ఈ మున్సిపాలిటీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేందుకు ఏ ఒక్క కమిషనర్ పూర్తిస్థాయిలో విధులు నిర్వహించకుండా సకాలంలో సెలవు పెట్టి వెళ్లే పరిస్థితి నెలకొందని, జిల్లా ఉన్నతాధికారి,నియోజకవర్గ ప్రజా ప్రతినిధి మధ్య సఖ్యత లేకపోవడమే కారణంగా తెలియవచ్చిందని, వీరిరువురు మధ్య ఇమడి లేకనే మున్సిపల్ అధికారులు సెలవులపై వెళిపోతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయని,ఇప్పటికైనా వీరిరువురు పునరాలోచన చేసి సఖ్యతతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలన్నారు.

# నేడు గణపర్తి మోదకొండమ్మ పండుగ

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**



మండలంలో గల గణపతి గ్రామంలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగను జరుపుకోవడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ చదరం రమణ, కార్యదర్శి కాండ్రేగుల వెంకట్రావు తెలిపారు. పండుగ సందర్భం గా , ప్రతీ సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా గణపర్తి గణేష్ కబ్బాడీ టీం ఆద్వర్యం లో జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించడం జరిగింది అని

అలాగే గ్రామ పెద్దలు, గ్రామ యువత సహాయ సహకారాలు తో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మ వారి పండుగ ను అట్ట హాసం గా జరపబడును అని వారు తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

మనసులో మాట

# అందరి సమస్యలు పరిష్కరిస్తా : మంత్రి అచ్చన్న నాయుడు



**టెక్కలి,ఆగస్టు 29 (మనసులో మాట) :**

టెక్కలి నియోజకవర్గంలో అందరు సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం కోటబొమ్మాళి మండలం నిమ్మాడ లోనిక్యాంప్ కార్యాలయంలో శనివారం సందిగాం, సంతబొమ్మాళి మండలాలకి చెందిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకుల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గ్రామాల్లో వర్గ విభేదాలకు తావు ఇవ్వకుండా జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. గడచిన రెండేళ్లుగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం......



**విజయనగరం, ఆగస్టు 29 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ విజయనగరం పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (అటానమస్), విజయనగరంలో జాతీయ క్రీడా దినోత్సవం-2026ను ఘనంగా నిర్వహించారు. భారతదేశ ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ప్రాముఖ్యత, శారీరక దారుఢ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి మరియు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా, శారీరక దృఢత్వ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలను అధికారులు, అధ్యాపకులు అభినందించి, క్రీడల్లో మరింతగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం గురజాడ విజయనగరం ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు హాజరయ్యారు. ఉపకులపతి ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు గారు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుస్ఫూర్తి మరియు ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

# తిమ్మరాజుపేట శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి మాల ధారణ



**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**

సెప్టెంబర్3తిమ్మరాజుపేటశ్రీమరిడిమహాలక్ష్మి అమ్మవారి పండగ సందర్భంగా మరిడి మహాలక్ష్మి అమ్మవారి మాలలు భక్తులు సుమారు యాభై మంది ధరించారు. మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండగ ముగిసేవరకి ఈ మాలలు ధరించిన భక్తులు ప్రతిరోజు అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పండుగ రోజు సాయంత్రం సూలములు దించి దీక్ష విరమణ చేస్తారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ మాలధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అంటున్నారు.

# మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషితో జిల్లాలో రహదారులకు కొత్త వెలుగు

- 33.20 కి.మీ. మేర రోడ్ల అభివృద్ధికి రూ.55.70 కోట్లు
- శ్రీకాకుళం జిల్లాలో రూ.55.70 కోట్లతో రోడ్ల విస్తరణ, అభివృద్ధి

**టెక్కలి,ఆగస్టు 28(మనసులో మాట ) :**

శ్రీకాకుళం జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టెక్కలి, నరసన్నపేటసహా, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో దెబ్బతిన్న కీలక రహదారుల పునర్నిర్మాణానికి భారీగా నిధులు తీసుకురావడంలో ఆయన విజయం సాధించారు. మంత్రి అచ్చెన్నాయుడు నిరంతర కృషి, పట్టుదలతో ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ముందస్తు అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



**దోల-పోలాకి-నౌపడ రహదారికి పూర్వవైభవం**

జిల్లాలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన దోలపొలాకినౌపడ రహదారి విస్తరణ, బలోపేతం పనులకు నిధులు కేటాయించారు. ఈ పనులను రెండు విభాగాలుగా చేపడుతున్నారు:

మొదటి విడత (నరసన్నపేట/శ్రీకాకుళం పరిధి) 13.00 కిలోమీటర్ల పరిధిలోని రహదారి పనులకు రూ. 25.20 కోట్లు మంజూరయ్యాయి. రెండో విడత (టెక్కలి/ శ్రీకాకుళం పరిధి) 20.20 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు పనులకు రూ. 30.50 కోట్లు కేటాయించారు. కేంద్ర రహదారుల నిధి (సి ఆర్ ఐ ఎఫ్) స్కీమ్ ద్వారా ఈ ముఖ్యమైన రహదారుల పనులకు మంత్రి అచ్చన్న నాయుడు జీవో విడుదల కు కృషి చేశారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే తీరప్రాంత గిరిజన, మత్స్యకార గ్రామాలతో పాటు నరసన్నపేట, టెక్కలి, నౌపడ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగవుతుందని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు స్థానిక వ్యాపార, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఊతం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు.

# మారికవలస గిరిజన విద్యార్థులను తరలించడాన్ని నిలిపివేయాలి: సీఐటీయూ

**ఎన్ఏడి, మనసులో మాట, ఆగస్టు 29:**



మారికవలసలో గిరిజన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా కొనసాగుతున్న గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురుకుల పాఠశాల భవనంలో 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పేరుతో ఐఐటీ ఫౌండేషన్ విద్య అందించేందుకు విద్యార్థులను ఇతర పాఠశాలలకు తరలించే చర్యలను వెంటనే నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు శనివారం జగదాంబ జంక్షన్, సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ మీడియాతో మాట్లాడుతూ 'స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్' పేరుతో గిరిజన విద్యార్థులకు అన్యాయం చేయవద్దని అన్నారు. మారికవలసలోని గురుకుల పాఠశాల స్థలం, భవనాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు, ముఖ్యంగా నారాయణ విద్యాసంస్థలకు అప్పగించాలనే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలనుకుంటే అందుకోసం ప్రత్యేకంగా మరో భవనాన్ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న గురుకుల పాఠశాలను మూసివేసి విద్యార్థులను బలవంతంగా తరలించడం సరికాదని అన్నారు. పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బలవంతంగా తరలించవద్దని విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా పోలీసులను మోహరించి, విద్యార్థుల సామాన్లను బయటకు విసిరివేసి, వారిని బస్సుల్లోకి బలవంతంగా ఎక్కించడం దుర్మార్గమైన చర్య అని కుమార్ విమర్శించారు.

# దండుగోపాలపురంలో ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట) :**





సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు ముడిదాన రాము, సంపతిరావు, మురళీధరరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు బూరవల్లి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

గిడుగు రామ్మూర్తి పంతులు, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గతంలో తెలుగు భాష గ్రాంధికంగా ఉండటంతో సాహిత్యం, గ్రంథాలు ప్రధానంగా పండితులకే పరిమితమయ్యేవని తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషను సామాన్య ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో వ్యవహారిక భాషా ఉద్యమాన్ని ప్రారంభించారని వివరించారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తుగా ఆయన జయంతిని రాష్ట్రంలో తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

అదేవిధంగా భారత హాకీ క్రీడకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని ఉపాధ్యాయులు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా వ్యాయామ ఉపాధ్యాయుడు బూరవల్లి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులకు శతక పద్యాలు, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, వి. శ్రీనివాసరావు, అన్నాజీ, లక్ష్మీనారాయణ, డి. శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిన్లాండ్‌లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు నాగజ్యోతి ప్రతిభకు ప్రశంసల వర్షం

- విద్యావ్యవస్థపై సమగ్ర అధ్యయనం..
- వినూత్న ప్రాజెక్టుతో ఆకట్టుకున్న నాగజ్యోతి
- ఫిన్లాండ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మెంటర్ల ప్రశంసలు..
- అంతర్జాతీయ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్ అందజేత




**నర్సీపట్నం రూరల్ , ఆగస్టు 29, ( మనసులో మాట ) :**

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఫిన్లాండ్ విద్యా పర్యటనకు వెళ్లిన అనకాపల్లి జిల్లా రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) పి.వి.ఎం. నాగజ్యోతి తన ప్రతిభను చాటుకున్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఇప్పటికే గుర్తింపు పొందిన ఆమె, ఫిన్లాండ్‌లోని విద్యావిధానంపై సమగ్ర అధ్యయనం చేసి, తన పరిశీలనలు-అనుభవాల ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టును విజయవంతంగా సమర్పించి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా విద్యార్థి కేంద్రిత అభ్యసనం, అనుభవాత్మక విద్య, ఆనందదాయక అభ్యసనం, స్వతంత్ర ఆలోచన, ఉపాధ్యాయుల పాత్ర, ఆచరణాత్మక బోధన వంటి అంశాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఫిన్లాండ్ విద్యావిధానంలోని ఉత్తమ పద్ధతులను భారతీయ పాఠశాలల పరిస్థితులకు అనుగుణంగా ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రాజెక్టు రూపకల్పనతో పాటు, విద్యార్థుల అభ్యసనాన్ని మరింత సులభతరం, ఆసక్తికరం, ఫలప్రదంగా చేసేందుకు ఆమె ప్రతిపాదించిన వినూత్న బోధనా ఆలోచనలు ప్రశంసలు అందుకున్నాయి. ప్రభుత్వ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తమీమ్ అన్సారీ సైతం నాగజ్యోతి ప్రాజెక్టు రూపకల్పనను, ఆమె చేసిన అధ్యయనాన్ని అభినందించారు. ఫిన్లాండ్ లో నిర్వహించిన అంతర్జాతీయ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా టర్కూ యూనివర్సిటీ వైస్ డైరెక్టర్ మయా పితోలా గారి చేతుల మీదుగా నాగజ్యోతి ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్ అందుకున్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అందుకున్న గుర్తింపుకు కొనసాగింపుగా అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటుకుని, ప్రాజెక్టు సమర్పణతో ప్రశంసలు పొందడం పట్ల రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, మిత్రులు నాగజ్యోతిని అభినందించారు.

## " తెలుగు భాష వికాసానికి కృషి చేయండి " వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ఆర్ రజనీ

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 , మనసులో మాట:**



వ్యవహారిక భాష ఉద్యమం ద్వారా తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన గిడుగు రామమూర్తిని స్ఫూర్తిగా తీసుకొని తెలుగు భాషావృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ఆర్ రజనీ అన్నారు. విద్యాలయం పరిపాలన భవనంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి వైస్ ఛాన్సలర్, ఇతర ఉన్నతాధి కారులు పూలమాల వేసి గణంగా నివాళులర్పించారు. తెలుగు భాష ప్రాచీన భాషగా గుర్తింపు, గౌరవాన్ని పొందిందని, కవులు, రచయితలతో పాటు తెలుగు ప్రజలంతా భాషాభివృద్ధికి, పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. దేశ భాషలలో తెలుగు భాషకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, దీని ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని ఆమె కోరారు. ఎందరో గొప్ప రచయితలు తమ సాహిత్యం ద్వారా తెలుగు వారి ఖ్యాతి ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం అనురాధ, డాక్టర్ సిహెచ్ రాజశేఖర రావు, వర్సిటీ లోని వివిధ విభాగాల డిన్ లు, హెడ్స్, కోర్సు కోఆర్డినేటర్లు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయసాయి వ్యాఖ్యలపై క్రిస్టియన్ మైనారిటీ కౌన్సిల్ ఆగ్రహం

- మత విద్వేషాలకు ఆజ్యం పోసేలా వ్యాఖ్యలు.. వెనక్కి తీసుకోవాలని డిమాండ్



**విశాఖపట్నం సిటీ, ఆగస్టు ( మనసులో మాట ) :**

హిందూ-క్రిస్టియన్‌ల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాజీ రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ క్రిస్టియన్ మైనారిటీ కౌన్సిల్ నాయకులు నిరసన చేపట్టారు. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు జేమ్స్ కుంపట్ల, ఈశ్వర్ డేనియల్, హనీ జాన్సన్ తదితర క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం హిందూ మతానికి సహకరించలేదని, కేవలం క్రైస్తవ మతాన్నే ప్రోత్సహించిందంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని, అవాస్తవ ప్రచారానికి దారితీసేలా ఉన్నాయని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు మత సామరస్యానికి విఘాతం కలిగించి హిందూ-క్రిస్టియన్‌ల మధ్య విద్వేషాలకు ఆజ్యం పోసే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించిన విజయసాయిరెడ్డి.. తన పార్టీ అజెండాలో ప్రధానంగా క్రైస్తవ మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని మత స్వేచ్ఛ నిరోధక చట్టాల అంశాన్ని ప్రస్తావించారని వారు తెలిపారు. క్రైస్తవ మైనార్టీలపై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజకీయ లక్ష్యాలను ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో విజయసాయిరెడ్డి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల కబ్జాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయని, అవి వైసీపీ ఓటమికి కారణాల్లో ఒకటిగా నిలిచాయని పేర్కొన్నారు. విశాఖ క్రైస్తవ మైనార్టీలకు చెందిన హిల్ క్రైస్ట్ బంగ్లా ఆస్తులు చేతులు మారడం, అన్యాక్రాంతం కావడం వెనుక ఆయనే ప్రధాన సూత్రధారి అంటూ ఆరోపించారు. క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌కు స్థలం కేటాయింపు విషయంలో కొందరు క్రైస్తవ పెద్దలను ప్రలోభపెట్టి పార్టీ పేరుతో విరాళాలు సేకరించారనే ప్రచారం అప్పట్లో జరిగిందని గుర్తుచేశారు. విద్య, వైద్య రంగాల్లో సేవలందిస్తూ పేదల పట్ల సేవా తత్వంతో పనిచేస్తున్న క్రైస్తవ మైనార్టీలపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విజయసాయిరెడ్డి క్రైస్తవ మైనార్టీలపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం తన శక్తిని వినియోగించాలని సూచించారు. ఇకపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**కోటవురట్ల (మనసులో మాట) జులై 29:**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాయకరావుపేట పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాశీనాయుడు మాట్లాడుతూ సెప్టెంబర్ రెండవ తేదీన ముఖ్యమంత్రి పాయకరావుపేటలో పర్యటించి పోలవరం కాలువ వద్ద గోదావరి జలాలకు జలహారతి ఇస్తారన్నారు. అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కోటవురట్ల మండలం నుంచి 5000 మంది రైతులను తరలించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం అధికారులు మండలానికి 100 బస్సులు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి గ్రామము నుంచి రైతులు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, మండల వ్యవసాయ అధికారిణి సరోజిని, మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు, ఎంపీటీసీ పీవీ సూర్యారావు, జానకి శ్రీను,

## వరుణ దేవుని కరుణ కోసం మునగపాక లో పూజలు

- కప్పలకు పెళ్లిళ్లు

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**





మునగపాక లో లోకప్పలకు పెళ్లిళ్లు చేశారు అవును మీరు వింటున్నది నిజమే . వరుణ దేవుని కరుణ కోసం వర్షాలు కురవాలని ఈ ఆచారం సనాతన నుండి వస్తుంది. గత కొన్ని మాసాలుగా వర్షాలు లేక వరి నారుమడులకు నీరు పెట్టలేక నారుమడులు ఎండిపోయాయి . పొలం దమ్ములు లేవు, ఉడవడానికి ఆకుమడి లేదు, తినడానికి ధాన్యం గింజలు లేవు... కనీసం పశుగ్రాసమైన తనివితీరా పశువులకు పెడదామంటే ఎరువులు, వర్షాలు లేక వాటిని కూడా సమృద్ధిగా పండించుకోలేనటువంటి రైతాంగం గత కొన్ని శతాబ్దాలుగా వస్తున్నటువంటి ఆచారం ప్రకారం గ్రామ పురవీధుల గుండా పసుపు నీళ్లతో తడుపుతూ రెండు కప్పలను కావిడిగా నిర్మించుకుని సేవ గరిడీలతో గ్రామంలో ఉన్నటువంటి రైతాంగంతో మునగపాక రైతు సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపు చేసి అనంతరం పూర్వపు సాంప్రదాయం ప్రకారం ఆ రెండు కప్పలకు పెళ్లి చేయడం అనే ఆనవాయితీని నిర్వహించడం జరిగింది. ఈ విధంగా చేయడం ద్వారా వర్షాలు పడతాయని రైతుల నమ్మకం, ఇప్పటికైనా వరుణుడు కరుణించి వర్షం కురిచి రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతారని బావిద్దాం.

## చలో విజయవాడ ను విజయవంతం చేయండి

- ఏపీ సిపిఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు

**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట) :**



సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (APCPSEA )ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ సిపిఎస్ ఇఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు అన్నారు. సంతబొమ్మాళి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండు గోపాలపురం ఆవరణలో శనివారం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సంవత్సరం లోపు సిపిఎస్ విధానాన్ని పునః సమీక్షిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల కాలం గడిచిన ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు అన్నారు. పెన్షన్ దయ కాదు... ఉద్యోగికి రాజ్యాంగబద్ధ హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని 3.5 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్ష పాత పెన్షన్ విధానం ( డిఫైన్డ్ పెన్షన్ స్కీం )తప్ప మరే ప్రత్యామ్నాయం సరికాదు అని తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, నరసింహామూర్తి రాజులు, ఎల్వి రమణ, మధుబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఒడిశా గవర్నర్ హరిబాబు చేతుల మీదుగా 'విశాఖ నృత్యోత్సవ్ –2026' లోగో, పోస్టర్ల ఆవిష్కరణ...

- **సెప్టెంబర్ 26, 27 తేదీల్లో కళాభారతిలో 18వ ఆల్ ఇండియా డ్యాన్స్ ఫెస్టివల్**



**ఎన్‌ఏడి, మనసులో మాట,ఆగస్టు 29:**

నగరానికి చెందిన ప్రముఖ నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18వ ఆల్ ఇండియా డ్యాన్స్ ఫెస్టివల్ 'విశాఖ నృత్యోత్సవ్ -2026'కు సంబంధించిన అధికారిక లోగో, పోస్టర్లను ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి. రమణమూర్తి, ఫెస్టివల్ డైరెక్టర్ విక్రమ్ గౌడ్, ఫెస్టివల్ కోఆర్డినేటర్ భాగ్యశ్రీ బత్తిన తదితరులు గవర్నర్‌తో కలిసి ఉత్సవాల ప్రచార పత్రాలను విడుదల చేశారు. నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు సాయంత్రం 6 గంటల నుంచి కళాభారతి ఆడిటోరియంలో నృత్యోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ నృత్య కళాకారులు, కళా బృందాలు ఈ వేదికపై శాస్త్రీయ, జానపద నృత్య రీతులను ప్రదర్శించనున్నారు. ఉత్సవాల తొలిరోజైన సెప్టెంబర్ 26న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గీతా నారాయణ్ సడగాణి బృందం కూచిపూడి, మహారాష్ట్రకు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనా జవేరి బృందం మణిపురి, కర్ణాటకకు చెందిన హరి రెడ్డి బృందం కథక్ నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. రెండో రోజైన సెప్టెంబర్ 27న కర్ణాటకకు చెందిన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వసుంధర దొరస్వామి బృందం భరతనాట్యం, రాజస్థాన్‌కు చెందిన అఫ్సాన్ బృందం చారీ జానపద నృత్యం ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గత 17 సంవత్సరాలుగా భారతీయ సంప్రదాయ నృత్య కళలు, సంస్కృతిని ప్రతిబింబించేలా 'విశాఖ నృత్యోత్సవ్'ను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది 18వ నృత్యోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నందున కళాభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రాఖీ పండుగ రోజే విషాదం.. ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య....

- **పెందుర్తి చింతల అగ్రహారంలో ఘటన.. దంపతులతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి**
- **ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు**



**పెందుర్తి. మనసులో మాట, ఆగస్టు 29.**

విశాఖ జిల్లా పెందుర్తి మండలం చింతల అగ్రహారంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. రాఖీ పండుగ రోజే ఈ ఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన మల్లా ప్రవీణ్ కుమార్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ చింతల అగ్రహారంలో కుటుంబంతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. ఆయన భార్య కూరగాయల వ్యాపారం చేస్తోంది. ఈ దంపతులకు మూడేళ్లు, రెండేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులు ఉన్నారు. రాఖీ పండుగ సందర్భంగా గురువారం బంధువులతో కలిసి ప్రవీణ్ కుమార్ సంతోషంగా గడిపినట్లు తెలుస్తోంది. అయితే అదే రోజు రాత్రి ఆయన తన వాట్సాప్‌లో 'RIP' అంటూ స్టేటస్ పెట్టాడు. దీనిని గమనించిన ఓ బంధువు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

వారు ప్రవీణ్ కుమార్ ఇంటికి చేరుకునే సరికి ఆయన ఉరేసుకుని కనిపించగా, ఆయన భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు విషం తాగి అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు పాల్పడటానికి దారితీసిన ఆర్థిక, కుటుంబ పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

రాఖీ పండుగ రోజే ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడటంతో చింతల అగ్రహారంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

## నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి

**విజయనగరం, ఆగస్టు 29 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విజయనగరంలోని గాజులరేగ అయాన్ డిజిటల్ జోన్లో నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష జరగనుంది. జిల్లాలో మొత్తం 475 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. అభ్యర్థులు ఉదయం 7 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర గాడ్జెట్లు, ఆభరణాలను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో జామర్లు ఏర్పాటు చేసినందున నెట్‌వర్క్ సదుపాయం అందుబాటులో ఉండదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఒకసారి ప్రవేశించిన తరువాత పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అవకాశం ఉండదన్నారు. పరీక్ష కేంద్రం వద్ద బి ఎన్ ఎస్ ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి సమూహాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళా వైద్యురాలిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షకు ముందు రోజు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. పరీక్ష రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి డీఆర్వో అరుణకుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాతృ భాష ద్వారానే మానవ విలువలు సాధ్యం .....

- **పేడాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు**

**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట) :**



మాతృభాష ద్వారా మాత్రమే మానవ విలువలు సాధ్యపడతాయని, మాతృభాషని ప్రేమించడం, కన్న తల్లిని,మాతృదేశాన్ని గౌరవించడం ఉన్నత మానవ విలువల్లో భాగమని పేడాడ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు అన్నారు. టెక్కలి దరి ఇజ్జవరం గ్రామం, పేడాడ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానవీయ విలువలు అంతరించిపోతున్నాయని గగ్గోలు పెడుతున్న పాలకులు, కొంతమంది విద్యావంతులు మాతృభాష యెడల చిన్న చూపు చూడటం తగదని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మాతృభాషతో విలువల సాధన,పరభాషను నేర్చడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రణవి డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు రామపాత్రని రామారావు అధ్యక్షత వహించగా, పీబీ దేవి బిఈడి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ వానపల్లి భోగస్వామి, సర్వోదయ కాన్సెప్ట్ స్కూల్ ఏవో పి.రజిని, ప్రణవి డిగ్రీ కళాశాల దూర విద్యా కేంద్రం సిబ్బంది, ప్రణవి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సర్వోదయ కాన్సెప్ట్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిడుగు జయంతి.. తెలుగు భాషా పండుగ కావాలి.....!

- **వ్యవహారిక భాషకు పట్టం కట్టిన మహనీయుడికి ప్రభుత్వ గౌరవం ఏదీ?**
- **గిడుగు జన్మదినాన్ని అధికారికంగా తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించాలి**
- **పర్వతాలపేటలోని గిడుగు స్వగృహాన్ని గ్రంథాలయంగా మార్చాలి: జర్నలిస్టుల ఐక్య సంఘాల డిమాండ్**

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 మనసులో మాట:**



తెలుగు భాషను పండితుల పరిధి నుంచి సామాన్య ప్రజల వ్యవహారిక భాషగా మార్చేందుకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి పంతులు. అటువంటి మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించాల్సిన ప్రభుత్వాలు నామమాత్రపు కార్యక్రమాలతో సరిపెట్టుకోవడం బాధాకరమని జర్నలిస్టుల ఐక్య సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని నాగావళి నది తీరంలో తేజోమూర్తుల విగ్రహాల వద్ద గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని జర్నలిస్టులు ప్రతిజ్ఞ చేశారు.

**వ్యవహారిక భాషకు ఊపిరిపోసిన మహనీయుడు**

ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు ఎన్. ఈశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగు భాషా చరిత్రలో గిడుగు రామమూర్తి పంతులుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పుస్తకాలలో, పండితుల వ్యవహారంలో మాత్రమే పరిమితమైన గ్రాంథిక భాషకు ప్రత్యామ్నాయంగా ప్రజలు మాట్లాడే వ్యవహారిక భాషకు గిడుగు ప్రాధాన్యం కల్పించారని గుర్తుచేశారు. సామాన్యుడు మాట్లాడే భాషలోనే విద్య, పరిపాలన, పత్రికలు కొనసాగాలని ఆయన చేసిన పోరాటం తెలుగు భాషా వికాసానికి ఎంతో దోహదపడిందన్నారు. ముఖ్యంగా తెలుగు పత్రికా భాష సరళంగా, సామాన్యులకు అర్థమయ్యే విధంగా మారడానికి గిడుగు ఆలోచనలు ఎంతో ప్రభావం చూపాయని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన గిడుగు రామమూర్తి పంతులకు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలోనూ తగిన గౌరవం లభించాల్సి ఉందన్నారు. మహనీయుడి జయంతి రోజున ప్రభుత్వ స్థాయిలో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

**జయంతి కాదు.. భాషా పండుగగా నిర్వహించాలి**

గిడుగు రామమూర్తి పంతులు జయంతిని కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా తెలుగు భాషా పండుగగా నిర్వహించాలని ఈశ్వరరావు డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు భాష ప్రాధాన్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# అరకులోయలో 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం....

- **గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడమే 'సంజీవని' లక్ష్యం: జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్**

**పాడేరు ఆగస్టు 29 మనసులో మాట**



అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్‌ను జిల్లాకు తీసుకువచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులోయకు విచ్చేయడం జిల్లా ప్రజలకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్ అన్నారు. అరకులోయ ప్రజావేదిక వద్ద గౌరవ ముఖ్యమంత్రి గారికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సోదర సోదరీమణులు మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రి కి హృదయపూర్వక స్వాగతం, సుస్వాగతం తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రజలకు కూడా స్వాగతం పలికారు.అల్లూరి సీతారామరాజు జిల్లా చరిత్రలో ఈ రోజు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గిరిజన జీవన విధానం, ప్రకృతి సంపద, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మన్యం ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'సంజీవని' పైలట్ ప్రాజెక్ట్‌కు జిల్లాను ఎంపిక చేయడం ఎంతో గర్వకారణమన్నారు.

మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే 'సంజీవని' ప్రధాన లక్ష్యమని తెలిపారు."సంజీవని కేవలం ఒక వైద్య కార్యక్రమం కాదు... మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా, ప్రతి తల్లికి ధైర్యం, ప్రతి గిరిజన బిడ్డకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించే కార్యక్రమం" అని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, మౌలిక వసతులు, వ్యవసాయం, ఉపాధి మరియు గిరిజన సంక్షేమ రంగాల్లో నిరంతరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు.

# వర్సిటీ లో స్పోర్ట్స్ డే .......

**ఎచ్చెర్ల, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 , మనసులో మాట:**




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని వర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ఆర్ రజనీ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని యూనివర్సిటీకి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. యూనివర్సిటీలో ఎక్కువ మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని క్రీడా విభాగాన్ని సూచించారు. విద్యార్థినుల లో క్రీడా భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని అన్నారు.పురుషులతో సమానంగా మహిళా క్రీడాకారిణులకు కూడా అవకాశాలు కల్పించాలని సూచించారు. ధ్యాన్ చంద్ ను స్ఫూర్తి గా తీసుకొని జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, ఆర్ట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం అనురాధ, డాక్టర్ సిహెచ్ రాజశేఖర రావు, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ అంకెం భాస్కర్, స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ డాక్టర్ ఎం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ జిల్లా కన్వీనర్

**ఎన్ఏడి, మనసులో మాట, ఆగస్టు 29:**



ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా మాజీ కన్వీనర్ ఇలపండి చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియాంక దండి ఆధ్వర్యంలో, ఏపీసీసీ ఉపాధ్యక్షుడు వేగి వెంకటేష్, డీసీసీ అధ్యక్షుడు అడ్డాల వెంకటవర్మ సమక్షంలో శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు చంద్రశేఖర్‌ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. యువత, మహిళల్లో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. రాబోయే ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల నుంచే బీజేపీ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ హవా కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్రిపోతుల ముత్యాలు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తుల శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షుడు వజపర్తి శ్రీనివాస్, జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు కాండవ గాయత్రి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గౌతమ్, దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీ సూర్యనారాయణ, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి రామకృష్ణ, పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు రజియా బేగం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరిశోధనలకు పార్థివదేహం ఏయూ మెడికల్ కళాశాలకు అప్పగింత...

**ఎన్ఏడి, మనసులో మాట, ఆగస్టు 29:**



నగరానికి చెందిన ఎం. వెంకటేశ్వరరావు పార్థివదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన, అధ్యయనాల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులు శనివారం ఆంధ్ర యూనివర్సిటీ మెడికల్ కళాశాలకు అప్పగించారు.

మృతుడు ఎం. వెంకటేశ్వరరావు తన పార్థివదేహాన్ని వైద్య పరిశోధనలకు వినియోగించాలని కోరుకోవడంతో, ఆయన కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఎం. అన్నపూర్ణ, ఈ. అభిషేక్ రావు, ఎం.కె.వి. రామారావు, ఎం.వి. లక్ష్మి, ఆర్. వంశీ, ఎం. సురేఖలు పార్థివదేహాన్ని ఏయూ మెడికల్ కళాశాల అనాటమీ విభాగానికి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నూకరాజు, స్పెక్ట్ మేనేజర్ వి.వి.ఎన్. హారిక మాట్లాడుతూ, వైద్య విద్య, పరిశోధనలకు ఉపయోగపడేలా పార్థివదేహాన్ని అందించిన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను అభినందించారు. మృతుడి కోరికను గౌరవిస్తూ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత శరీర అవయవదాతల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నూకరాజు, స్పెక్ట్ మేనేజర్ వి.వి.ఎన్. హారిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో అనాటమీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి. సునీత, డాక్టర్ వి. రాజేష్, పీజీ విద్యార్థి డాక్టర్ జి.ఎల్.వి.ఎన్. ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# శర్వాణి విద్యాలయలో ఘనంగా 'గిడుగు' జయంతి వేడుకలు..

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 మనసులో మాట..**



అరసవిల్లి రోడ్డులో గల శర్వాణి విద్యాలయలో మాతృభాషా దినోత్సవ వేడుకలను సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష గ్రాంధిక రూపంలో ఉండి పండితులకు, విద్వాంసులకు మాత్రమే అర్థమయ్యే రీతిలో ఉండగా పామర జనానికి సైతం సులభంగా అర్థమయ్యేలా వ్యావహారిక రూపాన్నిచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు స్వర్గీయ గిడుగు వెంకట రామమూర్తి అన్నారు. శ్రీకాకుళం జిల్లా శ్రీముఖలింగం దగ్గరలోని పర్వతాలపేట గ్రామం లో 1863లో జన్మించిన రామమూర్తి పంతులు బహుభాషా కోవిదుడే గాక గొప్ప చరిత్రకారుడని గుర్తు చేశారు. గిరిపుత్రుల సవర భాష కు వ్యాకరణాన్ని, సవర ఆంగ్ల శబ్దకోశాన్ని నిర్మించిన భాషాశాస్త్రవేత్త గిడుగు రామమూర్తి అన్నారు. పాశ్చాత్య అభిరుచి, తేనెలొలికే కమ్మని తెలుగు భాషను, సంస్కృతిని వెనక్కు నెట్టేయడం భాషాభిమానం గలవారికి భాషాసంరక్షణ బాధ్యతను, అవసరాన్ని గుర్తు చేస్తుందని సూరిబాబు అన్నారు. కరస్పాండెంట్ అందవరపు ఆంజనేయులు మాట్లాడుతూ సంస్థ స్థాపన నుండి భాషా దినోత్సవాలను జరిపించడమనే సాంప్రదాయాన్ని శర్వాణి కొనసాగిస్తుందన్నారు. రేపటి తరానికి నిన్నటి చరిత్రను, గతకాల వైభవాన్ని అందించాలని, అర్థమయ్యేలా చెప్పాలనే సదాశయంతోనే శర్వాణి విద్యాలయ నిరంతరం ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తుందన్నారు. గతంలో గిడుగు జయంతి రోజున గిడుగువారి పుట్టినింటిని విద్యార్థులకు క్షేత్రపర్యటన ద్వారా అందించి వారి జీవితాల్లో చెరుగని మధురానుభూతి నందించామని గుర్తు చేశారు. హెడ్ మిస్ట్రెస్ డాక్టర్.కె.రేఖ మాట్లాడుతూ సిక్కోలు భాషా శైలిని, యాసను అవహేళన చేసే కొందరు అదే సిక్కోలు ముద్దుబిడ్డ గిడుగు, భాషా పునర్నిర్మాణం కోసం తన యావత్ జీవితాన్ని ధారపోసారన్న విషయాన్ని మరువకూడదన్నారు. పరభాషా పరిజ్ఞానం మంచిదే అయినప్పటికీ మాతృభాషను, స్వసంస్కృతినీ మర్చిపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతామన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు గిడుగు రామమూర్తి పంతులు చిరస్మరణీయునిగా నిలుస్తారని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడంతో భాషా నైపుణ్యాలు తగ్గుతున్నాయని, కనుక దీనిపట్ల జాగరూకత వహించి,

# సంతబొమ్మాలి గ్రంథాలయంలో గిడుగు జయంతి వేడుకలు....


**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట) :**



సంతబొమ్మాలి మండల కేంద్రం లోని శాఖ గ్రంధాలయంలో తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 163 వ జయంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి గ్రంధాలయ అధికారి కే రామ కృష్ణ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహార భాషలో సాగి అందరికీ అందుబాటు లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బాబురావు, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఎన్నికలకు జనసైనికులు సిద్ధంగా ఉండాలి

**మునగపాక, ఆగస్టు 29, మనసులో మాట**



గత స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీగా పోటీ చేసిన జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ చొప్ప శ్రీనును జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు సన్మానించారు. మంగళగిరిలో జరిగిన జనసేన ఆత్మీయ సమావేశంలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా చొప్ప శ్రీనుకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు జనసైనికులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

చొప్ప శ్రీను మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తనను వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మునగపాక మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# తల్లి మందలించడంతో బాలుడి అదృశ్యం...

- **హోంవర్క్ చేయమన్నందుకు మనస్తాపం..**

**ఎన్ ఏ డి, మనసులో మాట,ఆగస్టు 29:**



స్కూల్ హోంవర్క్ చేయమని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన ఓ బాలుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైన ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కైలాసపురం, కస్తూరినగర్ 2లో నివాసం ఉంటున్న వానపల్లి దుర్గాప్రసాద్ (12) అక్కయ్యపాలెంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 24న రాత్రి 7 గంటల సమయంలో బాలుడి తల్లి సంతోష్ కుమారి హోంవర్క్ చేయాలని మందలించింది. దీంతో బాలుడు మనస్తాపానికి గురై, మూత్ర విసర్జనకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ బాలుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లి, కుటుంబ సభ్యులతో కలిసి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో చివరకు కంచరపాలెం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. తన కుమారుడు నత్తిగా మాట్లాడుతుంటాడని తల్లి పోలీసులకు తెలిపింది. ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి బాలుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీఐ కోరాడ రామారావు ఆధ్వర్యంలో హెచ్‌సీ వి. అబద్ధం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కురుపాం హైస్కూల్ లో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవ కార్యక్రమం

**కురుపాం ఆగస్టు 29 (మనసులో మాట)**




తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తోట శంకర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిడుగు రామ్మూర్తి పంతులు మరియు ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు కె. అరుణ జ్యోతి, ఎం. నూతన, వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, జయకుమార్ లను సత్కారించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, రామ్ గాంధీ, జగదీశ్వర రావు తదితరులు ప్రసంగించారు.

# ఉద్యోగులు తమ విధులను నిజాయితీగా నిర్వహించాలి : డిఎంహెచ్ఓ డాక్టర్ నరేష్ కుమార్

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు,29 , మనసులో మాట:**



ఉద్యోగులు తమ విధులను నిజాయితీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇవన్వి నరేష్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఎల్.డి కంప్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సేవలు, పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన కార్యనిర్వహణను సాధించుటకు ఈ ఆఫీసు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయి ఉద్యోగులు తమ విధులను నిజాయితీ నిర్వహించాలని, ఎటువంటి అవినీతి చర్యలను సహించబోనని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను రోగుల సంరక్షణ, సంబంధిత ఆమోదిత అవసరాల కొరకు మాత్రమే వినియోగించాలని సూచించారు. ఏ ఫైలు కూడా పెండింగ్ లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పరిపాలనా సజావుగా నిర్వహించుటకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది 24×7 ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నిర్ణీత సమయంలో తమ యొక్క హాజరు నమోదు చేసుకోవాలని, దీనిలో ఎటువంటి అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. జిల్లా కార్యాలయంలో ప్రతీరోజు ఎఫ్.ఆర్.ఎస్ పర్యవేక్షించుట జరుగుతుందని, విధులకు సరైన సమయంలో హాజరుకాని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. ప్రదీప్, డి.పి.ఎమ్.ఓ డా|| బి.రవీంధ్ర, ఎన్.హెచ్.ఎమ్.ఎ.ఓ ఎన్. సాల్మన్ రాజు పాల్గొన్నారు.

# కల్లు దుకాణాలు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు

**ఎన్ఏడి, మనసులో మాట, ఆగస్టు 29:**





మధురవాడ పరిధిలోని కల్లు దుకాణాలు, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పెందుర్తి ఎక్సైజ్ సీఐ ఎం. సరోజాదేవి పర్యవేక్షణలో, ఎక్సైజ్ సీఐ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. అన్‌సీజన్‌లో ప్రమాదకరమైన కల్లు విక్రయిస్తున్నారనే అనుమానంతో అమరావతి కాలనీ కె1, కె2, వైఎస్సార్ నగర్, నగరంపాలెం రోడ్డు, అయోధ్యనగర్, స్వతంత్రనగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లోని కల్లు దుకాణాలు, బెల్ట్ షాపులను అధికారులు తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు నిర్వహించడం, నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు ఈ మేరకు హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# గ్రామకట్టుడితో ఒకటయ్యారు.... యూరియా , డీఏపీ పారబోసారు.....

**కురుపాం ఆగస్టు 29 (మనసులో మాట)**





గుమ్మలక్ష్మీపురం మండలంలో లోవముటాగా పిలువబడుతున్న మారుమూల గిరిజన గ్రామాల్లో రైతులు సభ్య సమాజం గర్వించే గొప్ప నిర్ణయం తీసుకున్నారు.

ఎన్నో ఏళ్లుగా ప్రకృతి వనరులతో వ్యవసాయం చేస్తూ.... నేలను, అడవిని తల్లి లా భావించే ఆ ఆదివాసీలు కొద్ది కొద్దిగా, రసాయనిక వ్యవసాయం వైపు మొగ్గుచూపడాన్ని గమనించిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సాధికార సంస్థ..... స్థానిక జట్టు ట్రస్ట్ భాగస్వామ్యంతో బయో గ్రామాలకు తిరిగి శ్రీకారం చుట్టారు.... 2028 సంవత్సరంలోనే తూర్పుముఠా ప్రాంతంలోని కొండబారిడి గ్రామం నుండి ప్రారంభించి ... అనేక గిరిజన గ్రామాలు ప్రకృతి వ్యవసాయానికి జే జే లు కొట్టి.....100 శాతం ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా మారి పోయాయి..

ఒక వైపు ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తూనే వ్యవసాయ శాఖద్వారా రసాయనిక ఎరువుల అమ్మకానికి టార్గెట్లు పెట్టడంతో మారుమూల గ్రామాల్లోకి కూడా యూరియా, డి.ఏ.పి.తో పాటు నిషేధిత కలుపు మందులు కూడా వాడుకలోకి రావడం మొదలయ్యింది.

ఈ నేపథ్యంలోనే ఒకనాడు ప్రకృతి వ్యవసాయ గ్రామాలుగా మారిన గ్రామాలు పశువులను అమ్ముకొని ఎరువుల కోసం లైన్లు కట్టారు.

ఈ పరిస్థితిని చక్కబెట్టడం అంత సులువు కాదని తెలిసినా క్రమంగా బయో గ్రామాల పునర్ వికాసానికి ప్రభుత్వం కట్టుబడింది.. గ్రామ సభలు నిర్వహించి ఆ గ్రామంలోనే ఉన్న మహిళా సంఘాలు, రైతులు, యువకులతో బయో కమిటీలు వేసింది.

పాఠశాల విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ పాటలను పాఠాలు గా నేర్పింది. గ్రామంలోనే ఉన్న కళాకారులను గుర్తించి కళా బృందాలను తయారు చేసి. ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందరి కృషి, గ్రామస్థుల తీర్మానంతో గిరిజన గ్రామాలు మళ్ళీ బయో గ్రామాల హోదా కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారు.

ఈ క్రమంలోనే ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులో ఉన్న మూలిగూడ గ్రామం, 1989 సంవత్సరంలోనే వంటసారాయికి వ్యతిరేకంగా పోరాడి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వావిలాల గోపాల క్రిష్ణయ్య గారి ప్రశంసలు అందుకున్న గొరడ గ్రామం రైతులు బయో గ్రామాలకు ఊపిరి పోశారు.

తీర్మానంతో ఎరువులు పారబోసారు .శనివారం జరిగిన గ్రామ సభలో నలుగురు రైతులు యూరియా కొనుగోలు చేశారని తెలిసి గ్రామ సభకు పిలిచి నచ్చచెప్పడంతో వారు కూడా ఇకనుండి ఎరువులు వేయబోమని ప్రమాణం చేయడమే కాకుండా డబ్బు పెట్టి కొనుగోలు చేసిన యూరియాను బహిరంగంగా పారబోసి నీళ్లు కుమ్మరించారు. ఈ సంఘటనతో ఊరిలో ఉన్న ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు,యువకులు, పిల్లలు చప్పట్లతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బయో గ్రామాల నిర్వాహకురాలు పి. ఉమా మహేశ్వరితో పాటు, జట్టు ట్రస్ట్ డైరెక్టర్ ప్రహరాజ్, నూకం నాయుడు,ప్రబోధూ, గ్రామ పెద్ద తాడంగి జమ్మయ్య, మహిళా సంఘాలు, రైతులు పాల్గొన్నారు.ఆ వెంటనే యూరియాకు ప్రత్యాయంగా సహజ ఎరువులయిన జీవామృతంను సామూహికంగా తయారు చేసుకొని తమ మాటకు కట్టుబడి ఉంటామని , ఒంటిని, ఇంటిని గుల్ల చేసే ఎరువుల జోలికి ఇక వెళ్ళబోమని పునరంకితమయ్యారు.

మనసులో మాట
KANCHARLA

## సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: చింతకాయల రాజేష్ పిలుపు

- సెప్టెంబరు 4న స్పీకర్ అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం

**నర్సీపట్నం: ఆగస్టు 29 (మనసులో మాట)**



ఉత్తరాంధ్ర ముఖద్వారమైన పాయకరావుపేటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టనున్న పర్యటనను భారీ జనసమీకరణతో విజయవంతం చేయాలని నర్సీపట్నం పట్టణ టీడీపీ అధ్యక్షులు చింతకాయల రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో నిర్వహించిన నియోజకవర్గ మండల స్థాయి నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం కార్యరూపం దాల్చేలా సెప్టెంబరు 2న పాయకరావుపేటలోని తాండవ చక్కెర కర్మాగారం వెనుక ఉన్న పోలవరం ఎడమ కాలువ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'జలహారతి' ఇవ్వనున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి నర్సీపట్నం నియోజకవర్గం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబరు 4న నియోజకవర్గంలో భారీ ఎత్తున 'మెగా రక్తదాన శిబిరం' నిర్వహిస్తున్నట్లు రాజేష్ వెల్లడించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రాంతీయ వైద్యశాలతో పాటు బొడ్డేపల్లి మార్కెట్ యార్డులో ఈ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది వెయ్యి మందికి పైగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న ఎందరో ప్రాణాలను కాపాడారని, ఈ ఏడాది మరింత ఎక్కువ మంది రక్తదాతలను సమీకరించి సరికొత్త రికార్డు సృష్టించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## గురజాడ స్వగృహంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం....

**విజయనగరం, ఆగస్టు 29 (మనసులో మాట జిల్లా ప్రతినిధి) :**



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా, వ్యావహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని విజయనగరంలోని మహాకవి గురజాడ అప్పారావు స్వగృహంలో 'తెలుగు భాషా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, మెగా యూత్ ఫోర్స్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం మరియు బ్లడ్ డోనర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొయ్యాన లక్ష్మణ్ యాదవ్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గేట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గురాన రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవలను స్మరించుకున్నారు. నేటి యువత మాతృభాష ప్రాముఖ్యతను గుర్తించి, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురజాడ వారసులు గురజాడ వెంకటేశ్వర ప్రసాద్ - ఇందిరా దంపతులతో పాటు జిల్లాకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు ఎస్.ఎస్.వి.ఆర్.ఎం. రాజు, ఎలిశెట్టి సురేష్ కుమార్, సముద్రాల గురు ప్రసాద్, ఈపు విజయకుమార్, భోగరాజు సూర్యలక్ష్మి, ఏడిద వీర్రాజు, చింతా నాగేశ్వరరావులను గురాన రాధిక చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన సాహితీవేత్తలు మాట్లాడుతూ, మన మాతృభాషను కాపాడుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గురజాడ నివాసంలో భాషా దినోత్సవాన్ని నిర్వహించి, సాహితీవేత్తలను గౌరవించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ బొబ్బాది చంద్ర నాయుడు, వాకర్స్ క్లబ్ నాయకులు మానేపల్లి దేవి ప్రసాద్ మాస్టారు, జనసేన యువ నాయకులు లోకల్ బాయ్ ప్రసాద్, కారి రాజేష్ బాబు, రౌతు కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేలాయే ....... గిరిజనుడ మేలుకో, ఓ యువతా, ఓ మహిళా, ఓ రైతా ఘాడ నిద్ర మానుకో!

**గూడెం / సీలేరు ఆగస్టు 29 (మనసులో మాట).**



స్వాతంత్ర్య అభ్యర్థి అడపా విష్ణుమూర్తి మాట్లాడుతూ.... రోజూ రోజు మన భవిష్యత్తు దినదిన గండంగా మారి మన హక్కులు, మన చట్టాలు చిల్లులు పడి నీవు చదువు కున్న మీ ఊరి బడిలో టీచర్ పదవీవిరమణ పొంది నీవు ఉన్నత చదువులు చదువుకుని అదే పాఠశాలలో నీవు విద్యా బోధించే అర్హత నీలో ఉండికూడా వేరే ప్రాంతంనుండి వచ్చి నీవు కూర్చో వలసిన కుర్చీలో వాడు కూర్చున్నాడు. అనాడు ఎర్ర బస్సు తిరిగిన మన కోరుకొండ, కొండవంచుల , చౌడుపల్లి నుంచి పశువుల బంధ మీదుగా జర్రెల , సురవరం తో పాటు అనేక రోడ్లన్ని పెద్ద పెద్ద గోతులు పడి ఉన్నాయి, గతంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం చుట్టూ హార్టీకల్సర్ ఫారంకి సంబంధించి గిరిజన రైతులకు ఐటీడీఏ ద్వారా పసుపు, మిరియాలు మొక్కలు , మామిడి, జామ, సపోట మొక్కలు పంపిణీ చేస్తూ వందలు మంది కూలీలు బ్రతికే వారు, అలాగే చింతపల్లి డైరీ ఫారం, సిల్కు ఫారం, మద్ది పరుగులు పెంపకము, చింతపల్లి లో నిమ్మగడ్డి ప్యాక్టరీ , ఆర్ వి నగర్ , వంగసార , చిన్న గడ్డ కాపీతోటలు , ఆర్ వి నగర్ కాపీ పరిశోధన స్థానం లో ఎప్పుడూ వందల సంఖ్యలో కూలీలు ఉంటూ అప్పటి చిన్న రోడ్లైన విశాఖ పట్నం నుంచి చింతపల్లి, భద్రాచలం మీదుగా హైదరాబాద్ బస్సు, విశాఖ పట్నం _ కమ్మం , విశాఖ పట్నం మల్కనగిరీ , కాకినాడ మోతుగూడెం , విజయనగరం భద్రాచలం, రాజమండ్రి గూడెం కొత్తవీధి బస్సులు తిరుగుతూ గత ఇరవై ,ముప్పై ఏళ్ల క్రితం ఉన్న అభివృద్ధి కళకళ లాడేది ఇప్పుడు ఆ బస్సు సర్వీసులు అన్ని ఆర్ వి నగర్ నుండి దారకొండ వరకు రోడ్డు బాగోలేనందున రద్దు చేయబడ్డాయి . కావున ఓ యువతా, ఓ మహిళా,ఓ రైతా మేలుకో 5సంవత్సరాల కొక చారి వచ్చే ఎలక్షన్ లో ఇప్పుడు నీ అవసరం నాయకులకు వచ్చింది నిన్నటి దాకా నీ ముందు సామాన్యుడిగా వున్న వారంతా భుజంపై కండువ వేసుకొని గుంపులు గుంపులు గా తయారై నీ ఇంటి ముందు వచ్చే వేళయింది నీవు కూడా నీ యువతా, నీ మహిళా, నీ రైతు సంఘాలతో మీ సమస్యలుపై సమావేశం ఏర్పాటు చేసుకొని మన సమస్యలపై ఎవరైతే పరిస్కరించగలరో, ఎవరైతే మన హక్కులు, చట్టాలు కాపాడు కునేందుకు ముందుకు వస్తారో వారినే ఎన్నుకోండి.

## నేత్రదానంతోనే అంధకారంలో వెలుగులు






- రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు

**శ్రీకాకుళం, జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 , మనసులో మాట:**

నేత్రదానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు పిలుపునిచ్చారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా రణస్థలం, జేఆర్ పురం గ్రామాల్లో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీల్లో భాగంగా ఆయన మాట్లాడారు. కల్యాణ్ మగటపల్లి నేత్ర సేకరణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 1,194 నల్లగుడ్లను సేకరించి ఎందరో అంధులకు దృష్టిని అందించామని ఆయన వివరించారు. ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరాపురం గ్రామానికి చెందిన ఎన్. ద్రాక్షాయణి, ఎన్. అచ్యుతరావులకు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన రెడ్ క్రాస్ సిబ్బంది కె. సత్యనారాయణ, పి. చైతన్య, పి. సుజాత, పి. చిన్నకృష్ణ, బి. మనుకుమార్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ర్యాలీల్లో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు స్థానిక రెడ్ క్రాస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో సాధారణ ప్రజలకు నిర్వహిస్తున్న సీనియర్ ప్రొఫెషనల్ ప్రథమ చికిత్స శిక్షణ ఆరో రోజుకు చేరుకుంది. ఆపద సమయంలో సమయస్ఫూర్తితో ప్రథమ చికిత్స అందిస్తే అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చని నిర్వాహకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ జనసేన శ్రేణులకు పిలుపు

**అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 29 (మనసులో మాట):**



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సెప్టెంబర్ 2 న అనకాపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు త్వరలో జరగనున్న నేపథ్యంలో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ అధ్యక్షతన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమరశెట్టి రాంకీ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి వార్డు స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా నిర్వహించాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజా సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే విధంగా జన్మదిన వేడుకలు ఉండాలని అన్నారు.

జన్మదిన వేడుకల్లో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ ని నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. పార్టీ నాయకులు, జనసేన వీర మహిళలు, యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులకు సూచించారు. జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకు పరిమితం కాకుండా ప్రజాసేవకు ప్రతీకగా నిలిచేలా కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, మండల జనసేన అధ్యక్షులు, వార్డు నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

## మై హోమ్ లో విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం ....




**ఎలమంచిలి, ఆగస్టు 29, మనసులో మాట,**

మండలంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ సిమెంట్ ఫ్యాక్టరీ 19వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నాడు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత రక్తదాన శిబిరంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్స్ తో పాటు అక్కడ కాలనీ మహిళ క్లబ్ ప్రతినిధులు, గ్రామస్తులు 90 మంది ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి రామస్వామి ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు వల్ల శత గాత్రులకు అవసరమైన రెండు లేక మృత్యువుతో పోరాడి చనిపోతున్నారని ఈరోజు రక్తదానం చేస్తే నలుగురికి ప్రాణదానం చేసిన ఫలితం వస్తుందని ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి డాక్టర్ సత్యనారాయణ, ఫ్యాక్టరీ సీనియర్ డిజిఎం ఎల్ శ్రీనివాసరావు,ఓహెచ్సి ఇన్చార్జ్ బి రాజు, వెంకట్రావు, అధికారులు, ఫ్యాక్టరీ వర్కర్స్, మహిళా క్లబ్ మెంబర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీతానగరంలో పైప్‌లైన్ పనులను అడ్డుకున్న మహిళలు

**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట) :**



సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతి సీతానగరం గ్రామంలో తాగునీటి పైప్‌లైన్ పనులను గ్రామానికి చెందిన మహిళలు శనివారం అడ్డుకున్నారు. మూలపేట పోర్టు ఆర్అండ్ఆర్ కాలనీకి సీతానగరం గ్రామం మీదుగా తాగునీటి పైప్‌లైన్లు వేస్తుండగా మహిళలు అడ్డుపడి పనులను నిలిపివేశారు. మేము రెండేళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అయినా ఎవరూ పట్టించుకోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తాగునీరు అందించకుండా మా గ్రామం మీదుగా పైప్‌లైన్లు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ పైప్‌లైన్ ద్వారా మాకు కూడా తాగునీటి కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు నీటి సౌకర్యం కల్పించే వరకు పనులు జరగనివ్వబోమని వాగ్వాదానికి దిగారు. దీంతో కొద్దిసేపు పనులు నిలిచిపోయాయి. ఇంతలో జనసేన కార్యకర్త ఎల్. కుమార్ వచ్చి పైపులైను పనులను అడ్డుకున్న మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య పరిష్కరించమని వస్తే మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేస్తావా అంటూ జనసేన కార్యకర్తపై మహిళలు మండిపడ్డారు. ఇంతలో సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మహిళలతో మాట్లాడి పైప్‌లైన్ పనులు కొనసాగించారు. త్రాగునీటి సమస్య పరిష్కరించాలని మహిళలు కోరారు.

## అంగన్వాడీ సిబ్బందికి యూనిఫాం చీరల పంపిణీ

**ఏం అడుగుల ఆగస్టు 29 (మనసులో మాట )**



మాడుగుల మండల కేంద్రంలోని స్థానిక P4 కార్యాలయంలో శనివారం అంగన్వాడీ సిబ్బందికి యూనిఫాం చీరలను మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి యూనిఫాం చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల అధ్యక్షులు నందరపు సన్యాసిరావు, టిడిపి మండల కార్యదర్శి టిడిపి మండల కార్యదర్శి పుప్పాలరమేష్, గాదురై మాజీ ప్రెసిడెంట్ జగన్నాధ రావు, ఐసిడిఎస్, పిఓ జి ఎర్రి యమ్మ, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి: జనసేన సూర్యచంద్ర పిలుపు

**నర్సీపట్నం రూరల్, ఆగస్టు 29, (మనసులో మాట ) :**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, బలమైన పంచాయతీల్లో పార్టీ పరిస్థితి, నాయకులు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని పాటిస్తూ ప్రతి మండలంలోని బలమైన పంచాయతీల్లో జనసేన పార్టీ పోటీ చేసేందుకు సన్నద్ధమవుతోందన్నారు. పార్టీకి అనుకూలంగా ఉన్న పంచాయతీలను ముందుగానే గుర్తించి, అక్కడ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎదుర్కొనే విధంగా గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ బలంగా ఉన్న ప్రతి పంచాయతీలో జనసేన జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అలాగే సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో నిర్వహించాల్సిన సేవా, సామాజిక కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున నిర్వహించాలని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## మనసులో మాట దినపత్రికలోని వార్తకు స్పందించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

- **బఫర్ జోన్ లోని అనధికార నిర్మాణాన్ని తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.**




**పరవాడ , ఆగస్టు 29,(మనసులో మాట)**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జీవీఎంసీ పరిధి 79 వ వార్డులోని సర్వే నంబర్ 42 ఏలేరు కాలువకు ఆనుకొని బఫర్ జోన్ లో ఉన్న అనధికార నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం తమ సిబ్బందితో వచ్చి అనధికార నిర్మాణాన్ని తొలగించారు. రాజకీయ ఒత్తిడిలు ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు తమదైన శైలిలో అనధికార నిర్మాణానికి చెక్ పెట్టారు. ముందస్తుగా నోటీసు ఇచ్చి తదుపరి తొలగింపు చర్యలను చేపట్టారు. గత కొన్ని రోజులుగా వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలకు పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ సిబ్బందితో వచ్చి అనాధకార నిర్మాణాన్ని తొలగించారు. లంకెలపాలెం నాలుగు రోడ్ల కూడలి నందు ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్ లు తూతూ మంత్రంగా తొలగింపు చేశారు, ఆక్రమణలు పూర్తిగా తొలగించి పాదచారులకు న్యాయం చేయాలని లంకెలపాలెం గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## 1/70 చట్టం రక్షణకు 2004నాటి భూ పోరాటం పునరావృతం....

- **గిరిజనేతరుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి: ఆదివాసి గిరిజన సంఘం**
- **విలేకరులతో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు.**
- **గుడిసెలు నిర్మాణం చేపడుతున్న నిరుపేద గిరిజనులు.**



**హుకుంపేట, ఆగస్టు 29:మనసులో మాట**

1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గిరిజనేతరుల భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. గిరిజనేతరులు ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గిరిజనులకు అందించాలని సంఘం అధ్యక్షుడు పి. సోమన్న, కార్యదర్శి టి. కృష్ణారావు కోరారు.
ఈ మేరకు వారు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ.. 2004 నుంచి ఇప్పటి వరకు గిరిజన భూముల పరిరక్షణ కోసం ఆదివాసి గిరిజన సంఘంతో పాటు వివిధ గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. గిరిజనేతరుల అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలపై ఎల్‌టీఆర్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం తమ సంఘం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి ధర్నాలు, బంద్‌లు, నిరసన ప్రదర్శనలు నిర్వహించిన సందర్భాల్లో తమ నాయకులు, గిరిజనులపై నిర్బంధాలు, కేసులు పెట్టారని ఆరోపించారు. అయితే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.
తాము చేసిన ఫిర్యాదులపై చట్ట ఉల్లంఘనలు జరిగాయా? లేదా? గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపట్టారా? లేదా? అనే విషయాలను కూడా అధికారులు తమకు తెలియజేయలేదని విమర్శించారు. దీనివల్ల అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గిరిజనేతరులు భూ ఆక్రమణలకు పాల్పడుతూ దుకాణ సముదాయాలు, భవనాలు నిర్మించి అద్దెలకు ఇస్తున్నారని ఆరోపించారు.
హుకుంపేట మండల కేంద్రంలోని కాకినాడ విజయ మొదమాంబకు సంబంధించిన భూ ఆక్రమణ అంశాన్ని కూడా వారు ప్రస్తావించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి భవనాలు నిర్మించారని, 75వ సర్వే నంబర్‌లోని భూమిని కూడా ఆక్రమించి ఇనుప కంచె ఏర్పాటు చేసి బోర్డు పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులకు పలుమార్లు తెలియజేసినా చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో రెవెన్యూ అధికారులకు మూడు సార్లు ఎండార్స్‌మెంట్‌లు ఇచ్చినా భూమిని పరిరక్షించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు.

# చోరీలపై పోలీసుల ఉక్కుపాదం..జూలైలో 91 కేసుల ఛేదన.. 104 మంది నిందితుల అరెస్టు

- రూ.1.10 కోట్ల సొత్తు స్వాధీనం.. సీపీ హయాంలో రూ.25.24 కోట్ల ఆస్తి రికవరీ





**విశాఖపట్నం సిటీ, ఆగస్టు 29 (మనసులో మాట ) :**

నేరగాళ్ల ఎత్తుగడలకు సాంకేతిక నిఘాతో అడ్డుకట్ట వేసిన విశాఖ నగర పోలీసులు.. చోరీల ఆనవాళ్లను పసిగట్టి వరస కేసుల గుట్టు విప్పారు. నేరం జరిగిన తీరు నుంచి నిందితుల కదలికల వరకు అన్ని కోణాల్లో దర్యాప్తు సాగించి జూలైలో నమోదైన 106 ఆస్తి నేరాల్లో 91 కేసులను ఛేదించారు. 104 మంది నిందితులను అరెస్టు చేసి రూ.47,42,525 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు వ్యవస్థ ద్వారా రూ.63.45 లక్షల విలువైన 423 తప్పిపోయిన సెల్‌ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. దీంతో మొత్తం రూ.1,10,87,525 విలువైన ఆస్తి స్వాధీనం అయింది. పోలీస్ కమిషనర్ కమ్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నేర విభాగం ఉప పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించారు. నేరాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలు 24 గంటలూ శ్రమించి నిందితుల వరకు చేరుకున్నాయి.

**దోపిడీల నుంచి వాహనాల చోరీల వరకు..**

ఛేదించిన 91 కేసుల్లో 2 దోపిడీలు, పగటి పూట జరిగిన 3 గృహ చోరీలు, రాత్రివేళ జరిగిన 7 గృహ చోరీలు, 6 గొలుసు లాక్కెళ్లిన ఘటనలు, 40 ద్విచక్ర వాహనాల చోరీలు, 5 ఆటో రిక్షాల చోరీలు, ఒక తపాలా వాహనం చోరీ, ఒక తీగల చోరీ, 25 సాధారణ చోరీలు ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న సొత్తులో 491.62 గ్రాముల బంగారం, 1,645.6 గ్రాముల వెండి, రూ.2,14,525 నగదు, 40 ద్విచక్ర వాహనాలు, 5 ఆటో రిక్షాలు, ఒక తపాలా వాహనం, 8 లారీ బ్యాటరీలు, 61 కిలోల రాగి తీగ, ఒక నిఘా కెమెరాల దృశ్యాలను భద్రపరిచే పరికరం ఉన్నాయి. మొత్తం 441 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోగా.. వీటిలో 18 చోరీకి గురైన ఫోన్లు, 423 తప్పిపోయిన ఫోన్లు ఉన్నాయి.

**నేరాల కట్టడికి ముమ్మర నిఘా**

నేరాల నివారణలో భాగంగా జూలైలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో 363 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. నేర విభాగం అధికారులు 237 నేర అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు నేరాల రకాలు, నేరగాళ్ల తీరుతెన్నులు, నిఘా కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పగలు, రాత్రి ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో నేరగాళ్లు, అక్రమ కార్యకలాపాలపై నిఘా కోసం మానవరహిత గగనతల వాహనాలతో గస్తీ కొనసాగిస్తున్నారు.

**తప్పిపోయిన ఫోన్లకు సాంకేతిక పరిజ్ఞానంతో జాడ**

తప్పిపోయిన, చోరీకి గురైన సెల్‌ఫోన్లను గుర్తించడంలో కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు వ్యవస్థ కీలకంగా మారింది. జూలైలో రూ.63.45 లక్షల విలువైన 423 సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. ఇప్పటివరకు ఈ వ్యవస్థ ద్వారా 11,553 సెల్‌ఫోన్లను.. రూ.17.33 కోట్ల విలువైన ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ పోయిన వెంటనే ప్రజలు కేంద్ర పరికరాల గుర్తింపు నమోదు వ్యవస్థ అంతర్జాల వేదికలో ఫిర్యాదు నమోదు చేయాలని పోలీసులు సూచించారు.

**పీ.ఎం.పాలెం పోలీస్‌స్టేషన్ ముందంజ**

జూలైలో పోలీస్‌స్టేషన్ల వారీగా అత్యధిక కేసుల ఛేదనలో పీ.ఎం.పాలెం పోలీస్‌స్టేషన్ ముందుంది. 25 కేసులను ఛేదించి 16 మందిని అరెస్టు చేసి రూ.12,84,000 విలువైన ఆస్తిని రికవరీ చేసింది. నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ 4 కేసుల్లో 6 మందిని అరెస్టు చేసి రూ.10,89,250, దువ్వాడ పోలీస్‌స్టేషన్ 9 కేసుల్లో 11 మందిని అరెస్టు చేసి రూ.5,24,000 విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాయి.

**రికవరీలో వరుస పురోగతి**

ఆస్తి నేరాల ఛేదనలో ఏప్రిల్‌లో 51 కేసులు, రూ.33,67,906, మేలో 48 కేసులు, రూ.31,14,121, జూన్‌లో 71 కేసులు, రూ.39,77,431, జూలైలో 91 కేసులు, రూ.47,42,525 విలువైన చోరీ సొత్తును రికవరీ చేశారు. మొత్తం ఆస్తి రికవరీ ఏప్రిల్‌లో రూ.1,04,62,906, మేలో రూ.1,06,59,121, జూన్‌లో రూ.1,08,02,431, జూలైలో రూ.1,10,87,525గా నమోదైంది. తప్పిపోయిన సెల్‌ఫోన్ల రికవరీలో ఏప్రిల్‌లో 473 (రూ.70.95 లక్షలు), మేలో 503 (రూ.74.45 లక్షలు), జూన్‌లో 455 (రూ.68.25 లక్షలు), జూలైలో 423 (రూ.63.45 లక్షలు) ఫోన్లను రికవరీ చేశారు.

**25వ రికవరీ మేళాతో రూ.25.24 కోట్లకు చేరిన ఆస్తి**

పోలీస్ కమిషనర్ హయాంలో నిర్వహించిన 25వ రికవరీ మేళాకు ముందు వరకు 10,279 మంది లబ్ధిదారులకు రూ.24.13 కోట్ల విలువైన ఆస్తిని రికవరీ చేశారు. తాజా మేళాలో మరో 514 మంది లబ్ధిదారులకు రూ.1.10 కోట్ల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 10,793 మంది లబ్ధిదారులకు రూ.25.24 కోట్ల విలువైన ఆస్తిని రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రత్యేక బృందాల 24 గంటల శ్రమ, సాంకేతిక పరిజ్ఞానం, పకడ్బందీ దర్యాప్తు, నిరంతర నిఘాతో ఈ ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు.

# రేషన్ డిపోల్లో "క్యూఆర్ కోడ్" విధానం ఆలోచనను విరమించుకోవాలి....

**టెక్కలి,ఆగస్టు 29 (మనసులో మాట) :**

రేషన్ డిపోల్లో క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేసే యోచన ను ప్రభుత్వం విరమించుకోవాలని కోటబొమ్మాళి మండలానికి చెందిన రేషన్ డీలర్లు శనివారం తాహసిల్దార్ సి.హెచ్.ఎస్. వి. కే. ప్రసాద్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే డీలర్లకు సంబంధించి పలు సమస్యలు వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో కోరారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో డీలర్లకు చాలిచాలని కమిషన్ తో పంపిణీ చేస్తున్నా, మళ్లీ అదనంగా ఈ క్యూఆర్ కోడ్ విధానం పెట్టడం వల్ల చాలా ఇబ్బందికి గురవుతామని, ప్రతి బస్తా స్కాన్ చేసి ఇవ్వడం సాధ్యపడదు అని అన్నారు.



సాంకేతిక లోపం వలన పంపిణీ ఆలస్యం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు క్యూఆర్ కోడ్ స్కాన్ విధానం అమలు చేస్తే నెట్వర్క్ అంతంత మాత్రమే ఉన్న గ్రామాలలో సాంకేతిక లోపం వలన క్యూఆర్ కోడ్ స్కాన్ అవ్వకపోతే రేషన్ కి వచ్చిన వినియోగదారులు గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇటువంటి విషయాలను ప్రభుత్వ యంత్రాంగం పునరాలోచించాలని వారు కోరారు. అలాగే డీలర్లకు జీతాలు లేవు సరి కదా, అదనంగా డిపోలో ఒక హమాలీని పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. అది తమకు అదనపు భారమేనన్నారు. అలాగే మళ్లీ ఈ కొత్త విధానం వల్ల డీలర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, ముఖ్యంగా డీలర్ కు అసౌకర్యంగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇలాంటి క్యూఆర్ కోడ్ విధానం అమలు చేయ వద్దని, అలాగే డీలర్లు కమిషన్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మండల డీలర్ల సంఘం నేతలు దుద్ది దానయ్య, సుంకరి రాము, మోహన్, మల్లేష్, చింతల సింహచలం, ఆనందరావు తో పాటు పలువురు డీలర్లు ఉన్నారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ ప్రసాదరావు ఈ వినపత్రాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని స్పష్టం చేశారు.

# ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో రజతోత్సవ వేడుకలు

**టెక్కలి, ఆగస్టు 29 (మనసులో మాట)**




టెక్కలి సమీపం లోని ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో 'హ్యాక్‌స్ప్రింట్-2.0' పేరుతో 24 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్‌ను కళాశాలలో నిర్వహించి నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. జయసుమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సాంకేతిక ఆవిష్కరణల పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన 113 బృందాలు పాల్గొన్నాయి. వీటిలో ఐతం కళాశాలకు చెందినవి 40, ఇతర కళాశాలలకు చెందినవి 73 బృందాలు ఉన్నాయి. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలను వినియోగించి వివిధ సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించారు. వివిధ సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన నలుగురు నిపుణులు జ్యూరీ సభ్యులుగా వ్యవహరించి విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు , ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎస్ఈ విభాగాధిపతి డా. వై. రమేష్ కన్వీనర్‌గా, ప్రొఫెసర్లు డా. ఎం. జయంతి రావు, డా. జి. రామకృష్ణ కోకన్వీనర్లుగా వ్యవహరించారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా హ్యాకథాన్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు.

# 6 గ్రామాల్లో ఆర్వోఆర్ ప్లాంట్లు నిర్మాణం ప్రారంభం

**వి మాడుగుల ఆగస్ట్ 29మనసులో మాట**



మాడుగుల మండలంలో మాడుగుల, కేజేపురం, కింతలి, కొండయ్యపాలెం, వొమ్మలి, ఎం కోడూరు గ్రామాల్లో ప్రజలకు సురక్షిత మంచినీరు అందించేందుకు గాను అనకాపల్లి గౌరవ లోకసభ సభ్యుల నిధులనుండి 6 ఆర్ ఓ ఆర్ ప్లాంట్ల పైన తెల్పిన 6 గ్రామాల్లో నిర్మాణం ప్రారంభం అవుతున్నాయి అని బీజేపీ మండల అధ్యక్షులు మెలిపాక స్వామి తెలియచేసారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ గార్కి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి గార్కి ధన్యవాదములు తెలియచేసారు.

# గొర్రెల పెంపకందార్ల యూనియన్ జిల్లా చైర్మన్‌గా గంటా శ్రీరామ్ ఎన్నిక

**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 29 (మనసులో మాట):**




ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సహకార యూనియన్ జిల్లా చైర్మన్ గా గంటా శ్రీరామ్, జిల్లా వైస్ చైర్మన్ గా సబ్బి శ్రీనివాస్ వీర సిహచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా డైరెక్టర్లు గా గోకాడ దేముడు నాయుడు, బొట్ట వరహాలు, పినిబోయిన అప్పారావు యాదవ్, పల్లా సత్యారావు, ముచ్చా రామనాయుడు, ఏది అప్పారావు, పల్లా శ్రీరాములు, మనబాల రాజేష్, పల్లా పోతురాజు, చోప్పా వెంకట అప్పారావు ఎన్నికవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉరిగిటి శివ సూర్యనారాయణ అధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ గొర్రెలు మేకలు పెంపకం దారుల సమస్యలు పరిష్కారం చేయడం కోసం పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు సభ్యులకు అందే విధంగా కృషి చేస్తామని తెలుపారు. వరుసగా మూడు సార్లు మమ్ములను ఎన్నుకున్నందుకు చాలా సంతోషదాయకమన్నారు. కాగా సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అరకు పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

**పాడేరు రూరల్ ఆగస్టు 29 మనసులో మాట**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అరకు నియోజక వర్గ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా గన్నెల గ్రామంలోని హెలిప్యాడ్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, అరకు నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు.
గన్నెల గ్రామంలో సంజీవని ప్రాజెక్ట్, ఆరోగ్య రథాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న సందర్భంగా ఆయనను కలిసి స్వాగతం పలికినట్లు నాగ జగదీశ్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనతో అరకు ప్రాంతంలో వైద్య సేవలకు మరింత ఊతం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర మంత్రి మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ





- **మంత్రి నాదెండ్ల చే రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ కు సత్కారం**

**అనకాపల్లి ప్రతినిధి, ఆగష్టు 29 (మనసులో మాట):**

జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మంగళగిరి లో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీమంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ ను సత్కరించారు. గత స్థానిక ఎన్నికల్లో 80 వ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసిన రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ ను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు హరికృష్ణ ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు జనసైనికు లంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ....
అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ జనసేన ఇంచార్జి భీమరశెట్టి రాంకీ ఆదేశాల మేరకు అనకాపల్లి లో జనసేన పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కోడిపందాలు స్థావరంపై పోలీసులు దాడి ఐదుగురు అరెస్ట్

**శృంగవరపుకోట, ఆగస్టు 29: (మనసులో మాట )**

కొత్తవలస ఎస్సై జి.రాజేష్ కి రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి ముసిరాం గ్రామం పెట్రోల్ బంక్ వెనకతల చెరువు దగ్గర గల బహిరంగ ప్రదేశంలో కొంత మంది వ్యక్తులు డబ్బులను పణంగా పెట్టి కోడిపందాలు ఆడుతున్న వారిలో దొరికిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 04 సెల్ ఫోన్లు, 02 కోడి 02 కోడిపుంజులు, 02 కోడి కత్తులు, Rs. 9640/ను సీజ్ చేసిన అనంతరం వారి పై కేసు రిజిస్టర్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలియజేసారు.

## రూ.24.35 కోట్ల ఎంపీలాడ్స్ నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం

- **కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 , మనసులో మాట:**



ఆర్థిక మంజూరు లభించిన నాలుగు నెలల్లోగా పనులు ప్రారంభం కాకపోతే ఆ ఎంపీ ల్యాడ్ నిధులను నిరుపయోగంగా ఉంచకుండా, తక్షణమే ఇతర అత్యవసర ప్రజా ప్రయోజన పనులకు మళ్లించి వినియోగించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సాయంత్రం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఎంపీలాడ్స్ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఏజెన్సీలకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, జల జీవన్ మిషన్ పురోగతిపై ప్రతి రెండు వారాలకొకసారి స్థానిక ఎమ్మెల్యేలకు సమాచారం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనుల వేగం పెంచాలని స్పష్టం చేశారు. అలాగే పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ వంటి ప్రతిష్ఠాత్మక కేంద్ర పథకాల ఫలాలు అర్హులైన ప్రజలందరికీ త్వరితగతిన అందేలా అధికారులు సమర్థంగా పనిచేయాలని సూచించారు.
జిల్లాలో ఇప్పటివరకు 346 పనులకు గానూ రూ.2,098.29 లక్షలు మంజూరు కాగా, రూ.949.98 లక్షల వ్యయంతో 177 పనులు పూర్తి చేశామని, 29 పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఈసాక్షి పోర్టల్ వివరాల ప్రకారం కేంద్రం నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.24.35 కోట్లు విడుదల కాగా, సీతంపేట ఐటీడీఏ పరిధిలో రూ.12.20 లక్షల పనులతో సహా మొత్తం రూ.2,108.69 లక్షల విలువైన ప్రజా ఉపయోగకర పనులను ఎంపీగా సిఫార్సు చేశానని, నిధుల కొరత లేకుండా మరో రూ.326.47 లక్షలు నూతన పనుల సిఫార్సుకు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. 28 రోజులకు మించి ఏజెన్సీల వద్ద సాధ్యత పరిశీలనలో ఉన్న 25 పనుల (రూ.137.95 లక్షలు) ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు.

**సోలార్ పథకాల అమలుపై అధికారులకు ఆదేశాలు:**

జిల్లాలో పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్ తదితర సౌర విద్యుత్ పథకాల అమలుకు సంబంధించి డేటా, పాలసీలు, లక్ష్యాలు స్పష్టంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రగతి లేకపోవడంపై కేంద్ర మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 19 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, 56,000 గృహ యూనిట్లకు సౌర విద్యుత్ అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సబ్సిడీ అందుబాటులో ఉందన్నారు. అయితే టెండర్‌వెండర్ల ఖరారు, వినియోగదారుల సర్టిఫికేషన్ ప్రక్రియ, పాత ట్రాన్స్‌ఫార్మర్లు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల అప్‌గ్రేడేషన్, సైట్ అనుమతుల విషయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా ఎవరు, ఏ పనిని, ఎప్పటిలోగా పూర్తి చేయాలనే స్పష్టమైన బాధ్యతలతో కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు.

## చెట్టుపల్లిలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడల దినోత్సవం

**నర్సీపట్నం రూరల్, ఆగస్టు 29, ( మనసులో మాట ) :**







మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాఠశాల కమిటీ చైర్మన్ పి ఈశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి రాఘవ నాయుడు మాట్లాడుతూ, వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి ఫలితమే ఈనాడు తెలుగులో అనేక మందిని చదువుకు దగ్గరికి తీసుకొచ్చిందన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్ పి ఈశ్వరరావు మాట్లాడుతూ వ్యక్తి వికాసానికి మాతృభాష కృషి చేస్తే వ్యక్తి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని మేజర్ ధ్యాన్ చంద్ చేసిన కృషి ప్రతి గ్రామంలోనూ తెలియాలనే ఉద్దేశంతోనే ఆయన పేరుతో నిర్వహించే ఈ జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తమ పాఠశాలలో పదో తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాటు జాతీయస్థాయిలో పిల్లలను క్రీడలకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పాటలు, పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు బి నారాయణమూర్తి, ఎన్ రామ తులసి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన పారిశుధ్య కార్మికులు..అధికారుల హామీతో విధుల్లోకి..

- **ఆరు నెలల బకాయి జీతాల చెల్లింపునకు హామీ**

**గరివిడి, ఆగష్టు 29 ( మనసులో మాట):**





కొండపాలెం మేజర్ పంచాయతీలో 20 రోజులకు పైగా జీతాల బకాయిల కోసం సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు ఎట్టకేలకు సమ్మె విరమించి శనివారం విధుల్లో చేరారు. పారిశుధ్య కార్మికులు సమ్మె చేయడంతో పంచాయతీలో పారిశుధ్య పనులు పూర్తిగా నిలిచిపోయి, ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ నేపథ్యంలో అధికారులు కార్మికులతో చర్చలు జరిపి, ఆరు నెలలుగా బకాయి ఉన్న జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 11 మంది గ్రీన్ అంబాసిడర్లకు నాలుగు నెలల జీతాలు చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించేందుకు అంగీకరించారు.
అధికారుల హామీ మేరకు పారిశుధ్య కార్మికులు తిరిగి విధుల్లో చేరడంతో కొండపాలెం మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులు పునఃప్రారంభమయ్యాయి. దీంతో పంచాయతీలో పేరుకుపోయిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా గరివిడి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కొండపాలెం ఈవో వేణు గోపాల్, కార్మికులతో చర్చలు నిర్వహించారు. కార్మికుల తరఫున సీఐటీయూ నాయకులు ఏ. గౌరీ నాయుడు, వెంకటేష్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేసి బకాయి జీతాలను త్వరితగతిన చెల్లించాలని కార్మికులు కోరారు.